
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 04, ఫిబ్రవరి 2025 16 పేజీలు





# ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ

కలెక్టర్ ఇలా త్రిపాఠి

2వ పేజీలో...



# తలాపునే గోదారి నవాబుపేట రిజర్వాయర్ ఎడారి

పాతాళానికి పడిపోయిన జలాశయాలు,

వట్టిపోతున్న బోరుబావులు

నీళ్ళు లేక వెలవెలపోతున్న చిన్న నీటి వనరులు

రిజర్వాయర్ నీళ్ళపైనే ఆశలు పెంచుకున్న అన్నదాతలు

కాలువల నిర్వహణలో జాప్యం చూస్తున్న ఇరిగేషన్ శాఖ

నీళ్ళు లేక నోర్లు తెరుచుకున్న పంట పొలాలు

గంగమ్మ తల్లిని తీసుకురావడానికి భగీరథ ప్రయత్నాలు

**భువనగిరి, ప్రభాతవార్త :**

తలాపునే రిజర్వాయర్ ఉన్నా జలాశయాలు లేక ఎడారిగా మారడంతో సాగునీటితో పారాల్సిన కాలువలన్ని బొందలుగా మారుతున్నాయి. చెంతనే గోదావరి రిజర్వాయర్ ఉన్నప్పటికి సాగునీరు చెమట జారకపోతుండడంతో అన్నదాతలు రిజర్వాయర్ జలాశయాలపై పెట్టుకున్న ఆశలన్ని అడియాశలు గానే మిగిలాయి. త్రాగునీటి వనరులు లేని ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి నవాబుపేట రిజర్వాయర్ నీళ్ళే పెద్దదిక్కు. వానాకాలంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిజర్వాయర్ ద్వారా గుండాల మండలంలోని చెరువులను నింపే ప్రయత్నం చేశారు. దీంతో గంపెడాశలతో యాసంగి సీజన్‌లో గుండాల వ్యవసాయ రైతాంగం చెరువుల, కుంటల వ్యవసాయ బావుల విస్తీర్ణం కింద వందలాది ఎకరాలను సేద్యం చేశారు. వరుణదేవుడు కరుణించకపోవడంతో పాతాళానికి పడిపోయిన గంగమ్మ తల్లికి పైకి తీసుకురావడానికి అన్నదాతలు భగీరథ ప్రయత్నాలు చేసినా గంగమ్మ తల్లి కరుణించకపోతుండడంతో ధాన్యలక్ష్మి నిలవనంటుంది. దీంతో గుండాల మండలంలోని అనేక గ్రామాల్లో





# నామినేషన్ల ప్రక్రియ.. ప్రారంభం

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)**

నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఉదయం 11 గంటలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభించారు. నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆరో కార్యాలయంలో నామినేషన్ స్వీకరించారు. మొదటిరోజు ఒక నామినేషన్ దాఖలైనట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి పార్టీ తరఫున లింగిడి వెంకటేశ్వర్లు సోమవారం నామినేషన్ వేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ స్వీకరిస్తున్నారు. ఈనెల 10 వరకు నామినేషన్లు దాఖలు తుది గడువు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన 13న సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్ ఉపసంహరణకు అవకాశం ఉంది. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ప్రకటిస్తారు. ఈనెల 27న పోలింగ్ మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నామినేషన్ల దాఖలు కేంద్రాల

ఒక నామినేషన్ దాఖలు

హెల్ప్ డెస్క్ ఏర్పాటు

పోలీసు బందోబస్తు ఏర్పాటు

వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 100 మీటర్ల పరిధిలో భారీకేడ్లు ఏర్పాటు చేశారు. నామినేషన్ వేసే అభ్యర్థితో కలిసి ఐదుగురు మాత్రమే లోపలికి వెళ్లేందుకు అవకాశం కల్పించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నామినేషన్ సమర్పించే జనరల్ అభ్యర్థి పదివేల రూపాయలు ఎస్సీ ఎస్టీ అయితే 5000 రూపాయలు డిపాజిట్ చెల్లించాలి. ఎమ్మెల్సీ కి పోటీ చేసే వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలో జనరల్ ఓటర్ గా ఉండాలి.

# సంక్షేమ పాఠశాలలో మెనూ తప్పక పాటించాలి

## కలెక్టర్ హనుమంతరావు

**వలిగొండ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో మెనూ తప్పక పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కఠిన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సామాజిక తనిఖీలో భాగంగా తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించి అనంతరం మండలంలోని లోతుకుంట గ్రామంలో గల కే జీ వి



2వ పేజీలో..




# నీరుగారుతున్న.. ప్రభుత్వ లక్ష్యం

గురుకుల పాఠశాలల్లో అస్వస్థతలు, ఆత్మహత్యలు

నెమలిపురి గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఘర్షణ

పాఠశాల నుండి పారిపోయిన ఆరుగురు విద్యార్థులు విజయవాడలో ప్రత్యక్షం

**కోదాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

ప్రభుత్వం రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని గణనీయంగా పెంచేందుకు వందల కోట్ల బడ్జెట్తో బిసి ఎస్సి ఎస్టి విద్యార్థులకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల సదుపాయాలను కల్పించి విద్యను అందజేస్తున్న క్రమంలో గురుకుల పాఠశాలల నిర్వాహకులు తమ నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు గారుస్తున్నాయని ఇటీవల జరుగుతున్న వరుస సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

# తలాపునే గోదావరి .. నవాబుపేట రిజర్వాయర్ ఎడారి

(మొదటి పేజీ తరువాయి..)

బోరు బావుల్లో జలాశయాలు అడుగంటి పోయి ఎండిపోతుండడంతో చిరుపొట్ట దశల్లో పచ్చని పంటపొలాలన్ని బీటలు బారి ఎండిపోయే పరిస్థితి దాపురించడంతో వాటిని కాపాడుకోవడానికి వ్యవసాయ బావుల వద్ద జాగారాలు ఉండి వచ్చిన జలాశయాలను వచ్చినట్టే పొలాలకు దగ్గరుండి పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. వాస్తవంగా ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి త్రాగునీటి సమస్యను పరిష్కరించి సస్యశ్యామలంగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి అక్టోబర్ 28, 2009న నవాబుపేట రిజర్వాయర్ నిర్మాణానికి పునాది రాయి వేశారు. 15 యేండ్లు గడిచిపోతున్న నిర్దేశించిన కాలువల నిర్మాణాలను పూర్తి చేయలేకపోతుండడంతో తవ్విన కాలువలే బొందలు మారాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో కొటొట్టచ్చినట్లు కనిపిస్తుంది. వాస్తవంగా చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ఫేస్‌త్రీ కింద ప్యాకేజీ 7 కింద సుమారుగా రూ.286.02కోట్లతో పనులను కొనసాగించగా 2017 నవంబర్ 03న అప్పటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు గుండాల మండలానికి రిజర్వాయర్ నుంచి జలాశయాలను వదిలారు. యేదేండ్లు గడిచిపోతున్నా నేటికి ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం సాగునీటి కోసం ముష్టి యుద్దాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా గోదావరి నదీ జలాలను నవాబుపేట రిజర్వాయర్‌లో నింపితే గుండాల, ఆత్మకూరు(ఎం), మోత్కూరు మండలాల పరిధిలో సుమారుగా 31,177 ఎకరాల ఆయకట్టు పారాల్సి ఉంది. ఈ రిజర్వాయర్ 0.442 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణం పూర్తి స్థాయిలో జరిగి జలాశయాలను నింపితే 53,400ల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. చెంతనే గోదావరి నదీ జలాలు ఉన్నప్పటికి నవాబుపేట రిజర్వాయర్‌లోకి సాగునీటిని ఎత్తిపోయాల్సిన మోటార్లను సైతం సకాలంలో మరమ్మత్తులు చేయకపోతున్నందునే సాగునీరు రిజర్వాయర్‌లోకి రావడం లేదని స్థానిక వ్యవసాయ రైతాంగం ఇరిగేషన్ శాఖ అధికారుల పనితీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. మరో 15 రోజుల్లోపు రిజర్వాయర్ నుంచి సాగునీటి జలాశయాలను గుండాల మండలానికి విడుదల చేయకపోతే లక్షల రూపాయలతో సేద్యం చేసిన పచ్చని పంట చేనులు అన్ని సాగునీరు లేక నోర్లు తెరిచి బీడులుగా ప్రమాదం నెలకొంది. ఈ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తే కొమ్మాయిపల్లి, వెల్మజాల, అనంతారం, సుద్దాల, బ్రాహ్మణపల్లి, రామారం, వంగాల, పెద్దపడిశాల, వస్తాకొండూర్, బండకొత్తపల్లి గ్రామాలతో పాటు దేవరప్పుల మండలం, సింగరాజుపల్లి చెరువు నిండి మరిపడిగ, మాసానుపల్లి, గంగాపురం, గుండాల, నూనెగూడెం, తుర్కలాషాపురం, గ్రామాల్లోని గొలుసుకట్టు చెరువులన్ని నిండే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని నవాబుపేట రిజర్వాయర్‌ను నింపి గుండాల మండలానికి జలాశయాలను వదిలి పెట్టి త్రాగునీరు లేక కన్నీళ్ళు పెడుతున్న కర్షకులను ఆదుకునేందుకు ఏ మేరకు చొరవ తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

### -15 రోజుల్లో రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయిస్తా

### -ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య

గోదావరి నదీ జలాలతో నవాబుపేట రిజర్వాయర్‌ను నింపి ఈ ప్రాంతానికి 15 రోజుల్లోగా త్రాగునీటిని విడుదల చేయిస్తానని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల అయిలయ్య అన్నారు. ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగాన్ని ఆదుకోవడంలో భాగంగా గందమళ్ల చెరువు నుంచి జలాశయాలను విడుదల చేయించి తుర్కపల్లి, రాజాపేట, ఆలేరు, గుండాల మండలాల రైతులకు త్రాగునీరు అందేలా బిక్కేరువాగులోకి నీటిని విడుదల చేయడం జరిగిందని, త్వరలోనే నవాబుపేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలంలోని మిగిలిన గ్రామాల్లోని చెరువులను నీటితో నింపుతామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు.

# వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 3**

సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 10 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, ఈనెల 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవు దినాలలో ఎలాంటి నామినేషన్లు స్వీకరించడం జరగదని ,ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని ,ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ వివరించారు . ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఏవైనా సందేహాలు ఉన్నట్లయినా లేదా క్లరికల్ సమస్యలకు సంబంధించి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం, చట్ట ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటిని అభ్యర్థులు , రాజకీయ పార్టీలు, తప్పకుండా పాటించాలని కోరారు. నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నియమ నిబంధనలు అన్నింటిని తెలుసుకునేందుకు తనతో పాటు, అదనపు కలెక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె వెల్లడించారు. ముఖ్యంగా అభ్యర్థుల అఫిడవిట్ సమర్పణ, అన్నెక్సర్ 26, ఫోటోల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నిబంధనాలను నిర్ధారించడం జరిగిందని ,రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ,అందరూ ఈ నిబంధనలను పాటించాల్సిందిగా ఆమె కోరారు. వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పరిధిలో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ముసాయిదా జాబితా ప్రకారం 24905 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేందుకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ముందస్తు అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ సమీపంలోని అర్జాల బావి వద్ద ఉన్న మార్కెటింగ్ గోదాంలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయమై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపించనున్నట్లు ఆమె తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీని వాస్ తదితరులు ఉన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలోని ఏ జిల్లాలో కూడా ఓటు హక్కు లేకపోతే పోటీకి అనర్హుడు. నామినేషన్ సమర్పించే అభ్యర్థికి పది మంది ప్రపోజల్స్ సంతకాలు చేయాల్సి ఉంటుంది. వారంతా ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు అయి ఉండాలి. ఇది ఇలా ఉండగా నామినేషన్లు సమర్పించేందుకు వచ్చే అభ్యర్థులకు సందేహాలను తీర్చేందుకుగాను నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. నామినేషన్లు నింపడంలో ఎలాంటి సందేహాలు ఉన్నా అక్కడ సిబ్బంది ని అడిగి తెలుసుకోవచ్చు. సందేహాలను తెలుసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. నామినేషన్లు వేసేందుకు ఎక్కువ మంది వస్తే ఇబ్బంది కలగకుండా వెయిటింగ్ హాలు కూడా ఏర్పాటు చేశారు. ఎన్నికల నిబంధనలను వివిధ పార్టీల అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల అధికారులు కోరారు. అదనపు కలెక్టర్ సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారు. అభ్యర్థుల అపడావిట్ అనాక్సర్ 26, ఫోటోల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికల అధికారులు కోరారు. వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల పరిధిలో 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముసాయిదా జాబితా ప్రకారం 24,905 మంది ఓటర్లు ఉన్నారని అధికారులు తెలిపారు. రాజకీయ పార్టీలు ర్యాలీలు సమావేశాలు నిర్వహించే ముందు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎన్నికల నిబంధనలను పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. మూడు జిల్లాల పరిధిలో ప్రచార హోరు ఊపందుకుంది.

# సంక్షేమ పాఠశాలలో మెనూ తప్పక పాటించాలి

బి పాఠశాలను, మోడల్ స్కూల్ ను సందర్శించి వంట గదులను, తరగతి గదులను పరిశీలించి పాత్రికేయులతో మాట్లాడుతూ తాసిల్దార్ నిబద్ధతగా తమ నిధులను నిర్వహిస్తున్నారని, మండలంలో ఉన్న 22 సేవలు సజావుగా సాగుతున్నాయని, సర్వే నివేదికలో 22 పిటిషన్లు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని సర్వేర్ కు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని ప్రభుత్వం మెనూ చార్జీలను కూడా 40 శాతం పెంచిందని, మెనూ నిబంధనల ప్రకారం పాటించకుంటే, ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ విధులను నిర్వహించకుంటే కఠిన చర్యలు తీసుకొని సస్పెన్షన్ చేస్తామని హెచ్చరించారు. సంక్షేమ పాఠశాలలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, అదే విధంగా ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బెడ్స్ కొడతా ఉందని వీటి నివారణకు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆయన వెంట తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఇటీవల కాలంలో గురుకుల పాఠశాలలో కలుషిత ఆహార పదార్థాలతో విద్యార్థులు అస్వస్థతకు గురికావడం ఆసుపత్రుల పాలు కావడం సాధారణమైపోయింది. అదేవిధంగా గురుకులాలలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపద్యంలోనే గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మితిమీరి ఘర్షణ పడడం ఈ సంఘటనలన్నింటికీ పరాకాష్టగా మిగిలిపోయింది. విద్యార్థులు మద్యం సేవించి అంత అతిగా ప్రవర్తించారేమోనని పలువురు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని నెమలిపురి గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనం. మునగాల మండలానికి చెందిన గురుకుల పాఠశాలను ఆ ప్రాంతంలో సరియైన భవనం లేకపోవడంతో నెమలిపురి గ్రామంలో సదుపాయాలు ఉన్న ఒక భవనంలో సదరు గురుకుల పాఠశాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు శనివారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం అంటూ ఏర్పాటుచేసిన కార్యక్రమం కొద్దిమంది విద్యార్థులు ఘర్షణ పడడంతో కార్యక్రమం రసాభాసగా జరిగింది దీంతో విషయాన్ని గమనించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సదరు విద్యార్థులను మందలించడంతో మనస్థాపం చెందిన ఆరుగురు విద్యార్థులు ఆదివారం పాఠశాల నుండి పారిపోయారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పరిసర ప్రాంతాలలో వెతికి ఫలితం లేకపోవడంతో కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వేగంగా స్పందించిన రూరల్ పోలీసులు విద్యార్థులు విజయవాడ రైల్వే స్టేషన్ లో ఉన్నట్లుగా కనిపెట్టి వారిని క్షేమంగా కోదాడకు తీసుకువచ్చి కౌన్సిలింగ్ నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించారు. విద్యార్థుల ఆచూకీ వెంటనే లభించడంతో ఈ కథ సుఖాంతమైనప్పటికీ దీని వెనుక అనుమానాలు ఎన్నో ఉన్నాయి గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మద్యం సేవించి ఉన్నట్లయితే ఆ మద్యం లభించడం ఎలా సాధ్యం అనేది పెద్ద ప్రశ్నగా గ్రామస్తుల మనసులో నిలిచిపోయింది. తల్లిదండ్రులను, విలేకరులను సైతం గేటు వద్దే నిలబెట్టి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పే నిర్వాహకులు ఉన్న పాఠశాల నుండి విద్యార్థులు ఎలా పారిపోగలిగారు అనేది మరొక ప్రశ్న. ఈ విషయాల పట్ల నిజా నిజాలను అధికారులు నిగ్గు తేల్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సోమవారం పాఠశాలకు వివరాల సేకరణకై వెళ్లిన విలేకరులకు సైతం చేదు అనుభవం ఎదురైంది పాఠశాల ప్రధానద్వారాలకు తాళాలు వేయడమే కాకుండా కనీసం సమాధానం చెప్పేందుకు ఏ ఒక్క ఉపాధ్యాయుడు ముందుకు రాకపోవడం విచారకరం. వాచ్మెన్ లతో సమాధానాలు చెప్పిస్తున్నారు తప్ప తాము బయటకు రావటం కానీ సమాధానం చెప్పడం గాని జరగలేదు. ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించి పాఠశాలలో ఇరువురు ఉపాధ్యాయులు కీలక పాత్ర వహించి నడుపుతున్నట్టుగా సదరు పాఠశాల కు సంబంధించిన వారే గుసగుసలాడుతున్నారు. సోమవారం ఉదయం ఒక విద్యార్థి తనకు కడుపులో నొప్పి లేస్తుంది అంటూ తల్లిదండ్రులకు ఫోన్ చేయగా ఆత్రుతగా వచ్చిన ఆ విద్యార్థి తల్లిని సుమారు గంటసేపు గేటు తీయకుండా ఇబ్బంది పెట్టడం జరిగింది తల్లిని లోపటికి పంపించడం లేదు విద్యార్థిని బయటకు పంపించడం లేదు అంటూ ఆ తల్లి ఆవేదన వర్ణనాతీతం. ఒక గంట అనంతరం సదరు విద్యార్థిని తల్లి వద్దకు పంపించారు ఈ విధంగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తే ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని ఎలా సాధిస్తుందనేది ప్రజల మనసులలో మెదులుతున్న సందేహం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ గురుకుల పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

# దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:*

దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలుగా ప్రజలకు దోహదపడుతాయని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా శివాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాలియాలో దేవాలయాలు ప్రజలకు మానసిక ప్రశాంతత కల్పిస్తూ విరాజిల్లుతున్నాయని ప్రతి మనిషి ఆధ్యాత్మికతతోనే క్రమశిక్షణగా నిబద్ధతతో పనిచేయడానికి దోహదపడతాయన్నారు. శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టకు భారీగా భక్తులు తరిలాగా స్వామివారి కళ్యాణం రంగా రంగా వైభవంగా భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే జై వీర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, సలహాదారులు పిట్టల శంకర్, ప్రధాన కార్యదర్శి వర వెంకట్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, చింతల చంద్రరెడ్డి, మేడేపల్లి మోహన్ రావు, గౌని రాజ రమేష్ యాదవ్, బొల్లెపల్లి శేఖర్ రాజు, మజా శ్రీహరి, కుక్కడపు రమేష్, మంద నర్సి రెడ్డి, పిల్లి తిరుపతయ్య, అంకిశెట్టి రమేష్, కాకునూరి చిన్న నారాయణ, సముద్రాల అరవిందు, మాధవరం నరేందర్, వడ్డే సతీష్ రెడ్డి, పాల్ రెడ్డి సత్యనారాయణరెడ్డి, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, అత్తులూరి పాపారావు, బండి రమేష్, మల్లికార్జున్ గౌడ్, గార్లపాటి మహేష్, బందిలి సైదులు, అరవిందు , నరేష్, దుర్గారావు, గోవిందు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:*



హాలియా మున్సిపాలిటీ, 1వ వార్డు, ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లింగాల సత్యం గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందడం వలన వారికి మంజూరైన బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఈరోజు నాగార్జునసాగర్ మాజీ శాసన సభ్యులు

నోముల భగత్ కుమార్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అదేవిధంగా పేరూరి కోటయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యడవెల్లి మహేందర్ రెడ్డి, చాపల సైదులు, సురబి రాంబాబు, చాపల వెంకన్న, చాపల మహేష్, జాల సైదులు, నాదేండ్ల నర్సింహా, గోగు అచ్చాలు, గోగు నవీన్, నల్లబోతు బాలయ్య, లింగాల రాంబాబు, లింగాల మహేష్, నల్లబోతు శంకర్, నల్లబోతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:*

ఈనెల 8న హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబదేవి సమేత శ్రీ మద్విరాట్ శివవీర బ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో జరుగునున్న 20 వ, వార్షికోత్సవ కళ్యాణ బ్రహ్మోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక దేవాలయం ప్రాంగణంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చెన్నోజు మోహనచారి, కార్పెంటర్ యూనియన్ సంఘం పట్టణ అధ్యక్షులు కాతోజు ఎల్లయ్యచారి, స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు కటకం మురళిచారి లు సోమవారం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. దేవాలయంలో ఈనెల 7న శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మంగళతోరణం, గణపతిపూజ, పుణ్యాహవచనం, కంకణ ధారణ, అంకురారోహణ, మంత్రపుష్పం, తీర్థప్రసాదములు. 8న శనివారం ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ, 6 గంటలకు గణపతిపూజ, 6.30 గంటలకు విష్ణుసహస్రనామ పారాయణం, ఉదయం 7 గంటలకు కళ్యాణమూర్తులకు పంచామృత అభిషేకాలు, బిందెతీర్థం, ఎదుర్కోలు, 9.30 నిమిషాలకు స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించడం జరుగుతుందని శ్రీశ్రీశ్రీ శివ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు గొట్టేముక్కల నరసింహాచార్యులు తెలిపారు. కావున భక్తులు పోతులూరి శివ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు కటకం సాంబయ్యచారి, దారోజు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి: చేపూరి కొండలచారి, ఉపాధ్యక్షులు: నారోజు సత్యాచారి, మేలోజు సత్యనారాయణ చారి, మేలోజు శ్రీనివాస్ చారి, అంజయ్యచారి, వెంకన్నచారి, వెంకటాచారి, శివకుమార్ చారి, తారక బ్రహ్మచారి, కృష్ణచారి శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.



## లక్ష డబ్బులు వేల గుంతకల్లు మాదిగ సోదరులు డప్పుల రిహార్సన్ మొదలైంది

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 3*



నాగార్జునసాగర్. ఆదివారం రాత్రి నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం సందర్భంగా హిల్ కాలని మెయిన్ బజార్ నుండి అంబేద్కర్ స్టాచ్ వరకు ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో డప్పుల రిహార్సల్స్ ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్ చార్జ్ అడాపు నాగార్జున మరియు నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బిన్నీ రఘువీర్ నకుల్ రావ్ వీరబాబు ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగలు, సోదరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:** మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు లక్ష డప్పుల వేల గొంతుల మహా ప్రదర్శనతో ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ప్రపంచానికి మాదిగల ఆవేదన తెలిసేలా చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదిష్ మాదిగ అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలో నీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఫిబ్రవరి 7న జరుగు లక్ష డప్పులు వేల గొంతులో మహా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గార్లపాటీ ప్రసాద్ మాదిగ, మాజీ జెడ్పిటిసి ఎడవల్లి సోమశేఖర్, మాజీ ఎంపీపీ కొండల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బూడిద విజయ్, బందిలి చిన్న సైదులు, నకరికంటి సైదులు, గార్లపాటి చిన్న శేఖర్, ఉద్యోగ సంఘం నాయకులు మామిడి శంకర్, గార్లపాటి శ్రీనివాసు, తక్కెళ్ళపల్లి సైదులు, ఎడవెల్లి రంజిత్, విజయ్, మధు, రాజు, అందుగుల రాజి, శ్రీరాములు, భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## గోనబోయినపల్లిలో దారుణం

### కోడలు చేతిలో మామ మృతి

**డిండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** కోడలు చేతిలో మామ హత్యకు గురైన సంఘటన మండలం లోని గోనబోయినపల్లిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి డిండి ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం ఆదివారం రోజున గ్రామానికి చెందిన బద్దె రాములు (65) ఇంటి ముందు ఉండగా కుటుంబ తగాదాల నేపథ్యంలో ఆయన పెద్ద కోడలైన బద్దె పెద్దులమ్మ కట్టేతో కొట్టి నెట్టివేయడంతో సీసీ రోడ్డు మీద పడి రాములు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని బంధువులకు అప్పగించినట్లు, మృతిని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు డిండి ఎస్ఐ రాజు వివరించారు.



## దొంగతనం కు పాలపడిన నిందితుడి అరెస్టు

*వేములపల్లి, ఫిబ్రవరి 3: ప్రభాత వార్త:*



వేములపల్లి గ్రామానికి చెందిన పోల కల్పన అను మహిళ భర్త రామకృష్ణకు ఆరోగ్యం భాగలేక కొద్దిరోజుల క్రితం చనిపోగా తన ఇద్దరి ఆడ పిల్లలను హైదరాబాద్ లో చదివించుకుంటూ తన ఇంట్లో పిండి మిల్లు నడుపుకుంటూ జీవిస్తుంది. అయితే పోయిన నెల 2 తారీకున సదరు కల్పనకు ఆరోగ్యం బాగలేక పోవడంతో తాను నాగర్కర్నూల్ లోని తన తల్లిగారింటికి వెళ్లింది. ఆ సమయంలో తన బంగారు వస్తువులను మరియు కొంత నగదును ఆమె ఇంట్లోని బీరువలో దాచిపెట్టి వెళ్లింది. ఆమె ఇంటికి ఎదురురింటి వ్యక్తి అయిన నేరస్థుడు ఆ విషయం తెలుసుకొని రాత్రి సమయంలో ఇంట్లోకి వెళ్ళి మెయిన్ తలుపు తిమ్మిదీలు విడదీసి ఇంటి లోపటికి వెళ్ళి సదరు కల్పన తన బీరువలో దాచిన బంగారు వస్తువులు మరియు రూ.20,000/ నగదును తీసుకొని వెళ్ళి, ఆ బంగారు వస్తువులను తన ఇంట్లో సబ్జామీద వారి కుటుంబ సభ్యులకు తెలియకుండా దాచిపెట్టి. నగదు తీసుకొని వెళ్ళి, హైదరాబాద్, తిరుపతి మరియు నల్లగొండలో తిరిగి వాటిని ఖర్చుపెట్టుకొని నిన్న మరలా తన ఇంటికి వచ్చి ఎవరికీ అనుమానం రాకుండా తన ఇంట్లో దాచిపెట్టిన పై బంగారు వస్తువులను తన తీసుకొని సూర్యపేటలో అమ్ముటకు వెళుతు శెట్టిపాలెం శ్రీ రోడ్ వద్ద అనుమానాస్పదముగా నిలబడి ఉండగా ఈ రోజు ఉదయం 10:00 గంటల సమయంలో వేములపల్లి పోలీస్ వారు పట్టుబడి చేసి విచారించగ తాను చేసిన దొంగతనం గురించి ఒప్పుకొని ఆ బంగారు అభరాలు అప్పగించినాడు. ఇట్టి కేసు దర్యాప్తు విషయంలో మిర్యాలగూడ దీఎశి గారి మరియు మిర్యాలగూడ రూరల్ ది।, పర్యవేక్షణలో, వేములపల్లి శీ। గారు మరియు సిబ్బంది చాకచక్యముగా పనిచేసి నిందుతుదిని పట్టుబడి చేసి దొంగిలించిన సొమ్మును తిరిగి స్వాదినపరుచుకున్నారు. అందుకు శీ। గారిని మరియు సిబ్బందిని అభినందించడం జరిగింది.

## మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య

**కోదాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మద్యం మత్తులో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో సోమవారం చోటుచేసుకుంది పట్టణ ఎస్సై సైదా తెలిపిన వివరాల ప్రకారం కాలనీకి చెందిన కొండపల్లి జయంత్ (28 ) ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మద్యానికి బానిసైన జయంత్ ఆదివారం అర్ధరాత్రి తన ఇంట్లోనే ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు మృతుని తల్లి గాయత్రి ఫిర్యాదు మేరకు ఫేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం

**కోదాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 4 అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ గంటా నాగమణి, డాక్టర్ జూకూరి సంజవ్ కుమార్ తో కలిసి న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి ముదరకముందే ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందని తెలిపారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ల గురించి వివరించారు. పురుషుల్లో ధూమపానం, మద్యపానం, పొగాకు, మత్తుపదార్థాలు వాడటం వ్యాయామం లేకపోవడం వంటి అలవాట్ల వలన క్యాన్సర్ మహమ్మారి సోకుతుందన్నారు. సరైన జీవనశైలితో జీవన విధానంలో మార్పులతో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు.



క్యాన్సర్ వ్యాధిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కె.వి చలం, దొడ్డ శ్రీధర్, ఉయ్యాల నరసయ్య, మురళి, మోష, దావీద్, మంద వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పంటను పరిశీలించిన శాస్త్రవేత్త అధికారులు

**మునగాల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో కందగట్ల సాంబయ్య అనే రైతు అంకూర్ కంపెనీకి చెందిన శ్రీ101 వరి విత్తనాలను 20 ఎకరాలలో నాటారని, ఇప్పుడిప్పుడే కొద్దిగా కంకులు వస్తున్నాయని తెలియ జేయడంతో గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి రాజు సోమవారం రైతు పంట పొలాన్నిపరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నవంబర్ 15 లోపల నారుమడి పోసుకోవడం వల్ల వాతావరణం లో మార్పుల వలన ఇలా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం మూడో దఫా ఎకరానికి ఒక బస్తా చొప్పున యూరియా తో పాటుగా ఎకరానికి 25 కిలోల పొటాష్ కూడా వేసుకోవాలని వారు సూచించారు. ఈసందర్భంగా పొలంలో అగ్గి తెగులు గమనించినట్లు తెలిపారు. ఈ దశలో అగ్గి తెగులు నివారించకపోతే మెడ విరుపు తెగులుగా మారి పూర్తి కంకి విరిగిపోయి పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులందరూ ముందస్తు గా అగ్గి తెగులు కి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే అక్కడక్కడ మొగిపురుగు, ఆకుచుట్ట పురుగును కూడా గమనించడం జరిగిందన్నారు. మోగి పురుగు నివారణకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరంతనిలు పోరో 60 ఎం.ఎల్ అగ్గి తెగులు నివారణకు ఐసోప్రోథయోలిన్ 300 ధ్ర లేదా కాసుగామైసిన్ 500 ధ్ర లేదా టేబ్యు కొనజోల్+ ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 80 గ్రాములు లేదా అజోక్సి స్ట్రోబిన్ ప్లస్ డైఫనో కొనజోల్ 200 ధ్ర లేదా ట్రోఫీకోనజోల్ + ట్రై సైక్లజోల్ 280 ధ్ర లను ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు .

# జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఐపీఎస్ నంద్యాల కోటిరెడ్డి

**మునగాల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

జన విజ్ఞాన వేదిక 2025 నూతన సంవత్సర సైన్స్ క్యాలెండర్ ను మండల పరిధిలోని మాధవరం గ్రామవాసి మేడ్చల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఐపీఎస్ నంద్యాల కోటి రెడ్డి తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రముఖ భారతీయ సైంటిస్టుల ఆవిష్కరణలతో నూతన సంవత్సర సైన్స్ కాలెండర్ ని తీసుకురావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ విధంగా విద్యార్థులలో శాస్త్రీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రముఖ సైన్స్ ప్రచార సంస్థగా భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలతో కూడిన ఈ సైన్స్ క్యాలెండర్ ని రాష్ట్వవ్యాప్తంగా




ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు ఉచితంగా అందచేస్తామని తెలిపారు. విద్యార్థులందరూ శాస్త్రవేత్తల ఆవిష్కరణలను స్ఫూర్తిగా తీసుకొని వారు కూడా భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదిగి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జె వి వి రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ముప్పా శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ ట్రెజరర్ పిట్టల నాగరాజు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ట్రెజరర్ జెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసం

**నడిగూడెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**



వసంత పంచమిని పురస్కరించుకొని నడిగూడెం మండలం సిరిపురం అంగన్వాడీ కేంద్రం1 నందు చదువుల తల్లి సరస్వతీ దేవికి సోమవారం ప్రత్యేక పూజలు చేసి, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొచ్చి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో టీచరు నేలమర్రి శైలజ, హెల్పర్ అంబాల ముత్తమ్మ, తల్లిదండ్రులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్లు ఆవిష్కరణ

**నడిగూడెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** నడిగూడెం మండల కేంద్రంలో సోమవారం ఫిబ్రవరి 7 తారీఖున జరగబోవు మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగల ఆత్మగౌరవ ప్రతీక సంస్కృత ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మిట్టకనుపుల మోసే మాదిగ ఎమ్మెస్ ఎఫ్ కోఆర్డినేటర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగింది కార్యక్రమంలో బృందావనపురం గోపాలపురం ఈకే పేట రామచంద్రపురం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న లక్ష్మీనారాయణ సుధాకర్ వెంకట్.. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దున్న సుధాకర్ పాతకట్ల శ్రీను దున్న ఎంకన్న గంటె పంగు నాగార్జున పందిటి క్రాంతి కుమార్ వంశీ శ్యామ్ దున్న ప్రవీణ్ దున్న ప్రమోద్ నాగరాజు వంశీ మాధవరావు మరియు ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**నడిగూడెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**



వసంత పంచమిని పురస్కరించుకొని నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి విద్యార్థులు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయుల, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన మాట్లాడుతూ వసంత పంచమి రోజున సరస్వతి దేవి పుట్టినరోజును జరుపు కొంటారని తల్లి దీవెనలతో విద్యార్థిని, విద్యార్థు లు వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరూ సరస్వతి దేవి ప్రార్థన, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, హర్ష, సైదులు, రాంబాబు, మల్లిక ,రమ్య, లక్ష్మి, వైదేహి, నాగమణి, రజియా, త్రివేణి ,వీర కుమారి జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన వెంపటి వెంకటేశ్వరరావు

**అనంతగిరి ఫిబ్రవరి 03 ప్రభాత వార్త:**



సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతగిరి మండలానికి చెందిన వెంపటి వెంకటేశ్వర రావు సోమవారం హైదరాబాదులోని తెలంగాణ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంపటి వెంకటేశ్వర రావు కు ఆశీస్సులతో పాటు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆయన నేతృత్వంలో ఆర్యవైశ్య సంఘం మరిన్ని విజయాలను సాధించాలని, సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో పలువురు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతుల బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ

**మునగాల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** మండలకేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద లక్ష డప్పులు, వేలగొంతుల మహాసభ వాల్ పోస్టర్ ను సోమవారం మండలఎమ్మార్పీఎస్ నాయకులుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి అంజయ్య, పాత కోట్లనాగరాజు మాట్లాడుతూ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చినహామీలు నిలబెట్టు కోవాలని అన్నారు, వర్గీకరణ సాధించుటకొనుటకై మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహాసభకు ప్రతి ఒక్క మాదిగబిడ్డ సంకన డప్పుకు వేసుకొని హైదరాబాదులో జరగబోయే మహాసభకు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు, గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం మేరకు తక్షణమే ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు గుడిపాటి కనకయ్య, లంజపల్లి శ్రీను, జగన్నాథం, వెంకటేశ్వర్లు, గద్దల అశోక్, కనకయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా ఉంటా కాంగ్రెస్ పార్టీని కాపాడుతా

*మోత్కూర్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అందరికీ అండగా ఉండి పార్టీని కాపాడుకుంటానని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం అన్నారు సోమవారం మోత్కూరు మండలం ఎల్ ఎన్ గార్డెన్లో తుంగతుర్తి నియోజకవర్గం లోని 9 మండలాల గ్రామ మండల కమిటీల అధ్యక్షులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి మోత్కూరు మండల పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన హాజరై ప్రసంగించారు ఎన్ ఎస్ యూఐ కార్యకర్త నుండి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఆలిండియా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా పనిచేసి రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా అధిష్టానం నిర్ణయించిందని ఈ సమావేశానికి వచ్చిన తర్వాత కార్యకర్తలు గ్రామ కమిటీలు మండల కమిటీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షంలో కంటే అధికార పక్షంలోనే ఎక్కువ కేసులు పెట్టించారని మీరు చెప్తున్న బాధను వింటుంటే చాలా బాధిస్తుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు చేయడానికి పార్టీ అధిష్టానం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే పెడుతున్న బాధలు భరించలేక కార్యకర్తలు వ్యక్తం చేసిన బాధను అర్థం చేసుకున్నారని ఆయన అన్నారు నియోజకవర్గంలో పార్టీకి అండగా ఉంటానని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీని గెలిపించాల్సింది ఆయన కోరారు కార్యకర్తల జోలికి వస్తే ఎంతటి వారిని అయినా ఉపేక్షించనని ఎన్ని అడ్డంకులు వచ్చినా పార్టీని కార్యకర్తలు కాపాడుకుంటానని ఆయన అన్నారు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంబట్ల పూర్ణచంద్ర రాజు మాట్లాడుతూ పార్టీని కాపాడుకుంటామని తెలిపారు సూర్యాపేట యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైల సోమిరెడ్డి యోగానంద చార్యులు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తూ కార్యకర్తల అండగా ఉంటూ



పార్టీని అధికారం తీసుకొచ్చి తుంగతుర్తించుకుంటే కార్యకర్తలకు సహకరించకుండా కార్యకర్తల పైనే కేసులు పెట్టిస్తున్నాడని నియోజకవర్గంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తూ సీనియర్ కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పర్యపాటి యుగంధర్ శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ లక్ష్మీదేవి మాజీ సర్పంచ్ నారగోన్ అంజయ్య గూడెపు నాగరాజు కారు పోతుల వెంకన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కప్ప రాజేష్ అర్వపల్లి మండలాధ్యక్షుడు సత్యం తదితరులు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం లేకుండా అధిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్యేగా మందుల సామేలు గెలిపిస్తే పార్టీకి అన్యాయం చేస్తూ స్వలాభం కోసం డబ్బుల కోసం కాంగ్రెస్ పార్టీకి తీవ్ర అన్యాయం చేస్తున్నాడని పలువురు తీవ్రంగా ఆరోపించారు కమిషన్ల కోసం కక్కుర్తి పడి నియోజకవర్గానికి కేటాయించిన నిధులను కూడా కాంట్రాక్టులకు అమ్ముకుంటున్నాడని తీవ్రంగా దుయ్యపట్టారు తన కొడుకులను వసూళ్ల కోసం మండలాల వారిగా ఏజెంట్లను నియమించుకొని పార్టీని సర్వనాశనం చేస్తున్నారని తీవ్రంగా ధజమెత్తారు ఈ సమావేశంలో అడ్డగూడూరు మోత్కూర్ అర్వపల్లి నాగారం మండల మండల పార్టీ అధ్యక్షులు నియోజకవర్గంలోని 9 మండల గ్రామ కమిటీలు మండల కమిటీలు జిల్లా స్థాయి కమిటీలు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

:కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో 202526 సంవత్సరానికి ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న సుందరయ్య పార్క్ హైదరాబాదులో నిర్వహిస్తున్న మహాధర్నాలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేవర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల జీవితాలకు, శ్రామికుల బతుకు దెరువుకు శాపంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పోరెట్లకు అనుకూలంగా ఉందని, మధ్య తరగతి ఉద్యోగులను మభ్యపెట్టే విధంగా ప్రవేశపెట్టారని, నూతన ఆర్థిక విధానాలను మరింత ప్రమాదకంగా అమలు జరిపేందుకు ఈ బడ్జెట్ ప్రోత్సకరంగా ఉన్నదని



అన్నారు. ప్రధానంగా వ్యవసాయ కూలీలకు, కార్మికులకు, కర్షకులకు, అన్ని వర్గాల తరగతులకు ఇబ్బందులు తెచ్చే ఈ బడ్జెట్ ను అందరూ వ్యతిరేకించాలని అందుకు నిరసనగా ఈనెల 10న హైదరాబాదులో జరిగే మహాధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూలకంటి పౌల్, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి,గుంటోజి శ్రీనివాస్ చారి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.

# గోశాల అక్రమాలపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలి

### డీసీపీకి ఫిర్యాదు

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

:చల్లూరు గ్రామంలోని సహాయోగ్ గోశాలలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సోమవారం డిసిపికి వినపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలను సందర్శించుటకు వచ్చే గో ప్రేమికులను గోశాలలోకి అనుమతించడం లేదని,సేవ పేరుతో గోమాఫియాకు పాల్పడుతున్నారని గోశాలలో ఉన్నటువంటి గోవులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, అక్రమ రవాణా చేస్తూ పలుమార్లు పట్టు పట్టుబడినా వారి వ్యవహార శైలి మారడం లేదు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గోరక్షకులు, పోలీసులకు పట్టుబడిన గోవులను చల్లూరు గోశాలకు తరలిస్తున్నారు. వారు గోప్రేమికులకు, రైతులను గోవులను వితరణ చేయడం లేదు. వారు వారి యొక్క



ఇష్టానుసారంగా వ్యవహరిస్తు గోఆక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోకల సందీప్,విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, కోశాధికారి చామ రవీందర్,లీగల్ సెల్ కన్వీనర్ వేణు,విశేష సంపర్క ప్రముఖ్ దొమ్మాటి ప్రసాద్ బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్, పట్టణ కన్వీనర్ నమిల నవీన్,విహెచ్పి భువనగిరి మండల సహకారిదర్శి రెడ్డబోయిన బాలరాజు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకలు

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

మండలంలోని సరస్వతి,బ్రిలియంట్ పాఠశాలల్లో వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో సోమవారం సందడి నెలకొంది.వసంత పంచమి సందర్భంగా చిన్నారుల సామూహిక అక్షరాభ్యాస వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.స్కూల్ ఆవరణలో వసంత పంచమి సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలచే సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, చిన్నారులకు చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహం,పండితుల మంత్రోచ్చరణల మధ్య అక్షరాభ్యాసం నిర్వహించారు. దీంతో పాఠశాలలో సుమారు 70 మంది తల్లిదండ్రులు వారి పిల్లలతో కోలాహలం నెల కొంది.వసంత పంచమి సందర్భంగా చిన్న పిల్లలచే అక్షరాభాస్యం చేయిస్తే ప్రయోజకులు అవుతారని



తల్లిదండ్రుల నమ్మకం.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## మహాసభను విజయవంతం చేయాలి

### ఎంఆర్పిఎస్ మండల కన్వీనర్ నోముల చిరంజీవి

*రామన్నపేట , ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



ఈనెల 7న హైద్రాబాద్ నగరంలో జరగబోయే మాదిగల వెలగొంతులు, లక్ష డబ్బుల మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ మండల కన్వీనర్ నోముల చిరంజీవి పిలుపునిచ్చారు. ఈమేరకు మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో సోమవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ సారధ్యంలో 30ఏండ్ల మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి అంతిమంగా జరుగుతున్న మాదిగల వెయ్యి గొంతులు లక్ష డబ్బుల మాదిగల మహాసభను పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సుక్క శ్రవణ్ కుమార్, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, నాయకులు నకిరేకంటి రవి, నోముల విష్ణు, మేడి రాజుయ్, మేడి ఆంజనేయలు, నారపాక లక్ష్మణ్, నకిరేకంటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి కార్యదర్శి వి. మాధవిలత, జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, జిల్లా మానసిక ఆరోగ్య అధికారి డా. ప్రీతి స్వరూప్ ఆధ్వర్యంలో సోమవారం రాయగిరి లోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలోని వయోవృద్ధులు, ఇతర ఆశ్రీతులతో ముఖాముఖి జరిపి వారి సంక్షేమం, న్యాయ సహాయం అవసరాలు తెలుసుకొని తగు సలహాలిచ్చారు. ఆశ్రమ నిర్వాహకులకు ఆశ్రమ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన నిబంధనలపై తగు సూచనలు చేసారు.మనోన్యాయ్ లీగల్ సర్వీసెస్ యూనిట్ వ్యవస్థ ప్రత్యేకంగా రూపిందించినట్లు, ఈ వ్యవస్థ జాతీయ న్యాయ సేవ పథకం ప్రకారం న్యా య సేవలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు భానుకుమార్, సురేష్ గౌడ్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## గోలి పింగల్ రెడ్డి పరామర్శ

*బీబీనగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని గొలనుకొండ వెంకటేష్ దశదినకర్మ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఆదివారం వెంకటేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, గోరు గంటి మహేష్, గొలనుకొండ భాస్కర్, గొలనుకొండ సాయి, కృష్ణ, గోలనుకొండ శ్రీను, గొలనుకొండ అంజయ్య, మహేష్, కృష్ణ,రమేష్ తదితరులు ఉన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులతో కదం తొక్కండి

...ఎమ్మార్పీఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**మునుగోడు,3జనవరి,ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్‌లను ఎబిసిడిలుగా వర్గీకరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న హైద్రాబాద్ నడిబొడ్డులో తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల కార్య క్రమానికి కదం తొక్కాలని ఎమ్మార్పిఎస్ మాజి జిల్లా ఉపాధ్యక్షులు పందుల మల్లేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేల గొంతులు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ ఫలాలను ఒక సామాజిక వర్గంవారే లబ్ది పొందుతూ వచ్చారన్నారు.ఈ రిజర్వేషన్లు మాల,మాదిగల పంచాయతీ కాదని ,59 ఉప కులాలకు సంబందించిందని తెలిపారు.సుప్రీం కోర్టులో ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారని,దీనిని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు.వర్గీకరణ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో జరిగి తీరుతుందని,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తలపెట్టిన విజయభేరి సభకు మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఎమ్మార్పీఎస్ ,అనుబంధ సంఘాల నాయకులు ,కార్యకర్తలు ఇతర సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి మాది,మాదిగ ఉప కులాలవారు అందరూ కూడా తరలి రావాలని పిలుపునిచ్చారు.మూడు దశాబ్దాలుగా ఎబిసిడి వర్గీకరణతో పాటు సామాజిక ఉధ్యమాలు శాంతియుతంగా నడుపుతున్న మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వ పద్మభూషణ్ అవార్డు ఇవ్వడం మాదిగ జాతికి గర్వకారణమన్నారు.త్వరలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాజి మండల అధ్యక్షులు పందుల సంపత్,దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుర్రాల పరేమష్,మాజి ఎంపిటిసిలు పందుల భాస్కర్,భీమనపల్లి సైదులు,పృధ్వి దినపత్రిక సంపాదకులు పగడాల నాగయ్య,ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు జీడిమడ్ల సునీల్ సులేమాన్,మేడి యాదగిరి, పందుల నరసింహ,పందుల రాజేష్,ఇరుగు బాలస్వామి, పందుల వీరేశం,ఏర్పుల శ్రీను,పందుల పాండరి,చిలుముల రావణ్,దుబ్బ విజయ్ భాస్కర్,ఏర్పుల గిరి,పందుల రామలింగం,తదితరులు పాల్గొన్నారు.




## నాంపల్లిలో సినిమా షూటింగ్ ప్రారంభం

*నాంపల్లి,3జనవరి,ప్రభాతవార్త:*



నాంపల్లి మండల కేంద్రంలో కేతేపల్లి గ్రామానికి చెందిన పల్లెటి సుగ్రీవులు వారి తల్లిదండ్రులు మల్లయ్య,పుల్లమమమ సమర్పణలో 10నుంచి 20 లక్షల రూపాయల ఖర్చుతో స్వయంగా నిర్మాతగా,దర్శకుడిగా సినిమా నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం సమాజంలో డ్రగ్స్ ,మత్తు పదార్థాలవల్ల యువత చెడి పోతున్న అంశాన్ని తీసుకొని వెన్నెల ప్రొడక్షన్ 1 బ్యానర్‌పై సినిమా నిర్మాణం చేపట్టారు.అందులోభాగంగా సోమవారం నాంపల్లి అంగడిబజార్, వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద షూటింగ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నాంపల్లి ప్రముఖులు,ప్రజలు ,ఆర్టిస్టులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సినిమా షూటింగ్ విజయవంతంగా జరుపుకొని విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## లక్ష డప్పులు,వేల గొంతులు వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

*చండూరు,3జనవరి,ప్రభాతవార్త:*



ఎస్సీ రిజర్వేన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక ఉధ్యమ నాయకులు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న ఎల్‌బి స్టేడియంనుంచి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే లక్ష డప్పులు,వేల గొంతులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన వాల్ పోస్టర్‌ను సోమవారం ఎమ్మార్పిఎస్,ఎంఎస్పీ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి ఇంటినుంచి మాదిగ బిడ్డ చేతి జబ్బుకు డప్పు వేసుకొని హైద్రాబాద్ చేరుకోవాలని పిలుపునిచ్చారు.మాదిగల శక్తిని చాటి చరిత్ర సృష్టించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ పట్టణ అధ్యక్షుడు ఇరిగి చరణ్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ,ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు ఆకరపు యేసు మాదిగ,ఎంఎస్పీ మండల అధ్యక్షులు కురుపాటి శంకర్ మాదిగ, ఎమ్మార్పిఎస్ ఉపాధ్యక్షులు పగిడిమర్రి రవిమాదిగ,ప్రచార కార్యదర్శి ఎలవర్తి లింగయ్య,సీనియర్ నాయకులు గంటకంపు అశోక్,బుషిపాక శంకర్, సురేష్, వాసు, విజయ్, శేఖర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన ఉత్తరాల సేవల కొనసాగింపుకు చర్యలు తీసుకోవాలి

*చండూరు రూరల్,3జనవరి,ప్రభాతవార్త:*



చండూరు పోస్టఆఫీస్‌నందు ఉత్తరాల సేవలు సాంకేతిక కారణాలతో ఐదు రోజులుగా నిలిచిపోయాయని,వెంటనే ఇట్టి సేవలను సంబందిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి పునరుద్దరించాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చండూరు పోస్ట ఆఫీస్‌నందు 5 రోజులుగా ఉత్తరాల సేవలు నిలిచిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంబందితశాఖ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం తగదన్నారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఉత్తమ వైద్యులకు సమాజంలో గుర్తింపు

ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న వైద్యాధికారి నర్సింహా

ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :** సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైనదని, ప్రజల్లో ఆదరణ పొందిన వైద్యులకు నిరంతరం గుర్తింపు ఉంటుందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) లో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహా ప్రజలకు అందించిన వైద్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాలు అమలులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నేపథ్యంలో గతనెల 25న రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు సోమవారం ఆయనను ఆరోగ్య కేంద్రంలో కలుసుకొని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందించారు. ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిగా వచ్చినప్పటి నుండి వైద్యసేవలు ప్రతి ఒక్కరికి సక్రమంగా వైద్యం అందుతున్నాయని వారు ఆయనను కొనియాడారు. అనంతరం వైద్యాధికారి



నర్సింహా మాట్లాడుతూ... విధి నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, తమ సిబ్బంది అందించిన సహకారం వల్లే సేవా పురస్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొంపెల్లి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ గౌడ్, నాయకులు వట్టిపల్లి యాదయ్య, కాటం సత్తయ్య యాదవ్, ఎలకరాజు పుల్లయ్య, పబ్బుగిరి ప్రసాద్, అంశల శ్రవణ్ కుమార్, చెరుకు నరేష్, గోలి నరేష్, వడ్డేపల్లి శివకుమార్, ఎండీ అమీర్, ఉమ్మెత్తల శివ, బైకాని స్వామి తదితరులు ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

...డిఎంహెచ్ఓ డా.పుట్ల శ్రీనివాస్



**చింతపల్లి,3జనవరి,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కురంపల్లి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి,పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా.కేసా రవి,వీటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వంశీకృష్ణ, సూపర్వైజర్లు వెంకటాచారి,పద్మ,ఏఎన్ఎం గాయత్రి,సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం



**చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన బెల్లపు ముఖేష్ గత కొంత కాలంగా ప్లేగు వ్యాధితో బాధ పడుతున్నాడు. విషయం తెలుసు కున్న ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ సోమవారం బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆసరా సేవా సంస్థ తరుపున రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు సిరిపంగి శంకర్, బెల్లి తిరుమలేష్, చుక్క రాజు, సిరిపంగి మధు, ఓర్సు శ్రీధర్, మహేందర్, లవకుమార్, నిఖిల్, నితిన్, నాగరాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కి వినతి పత్రం అందజేత

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 03:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖలు సొసైటీలు సంస్థలలో పనిచేస్తున్న రెండు లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని 2023 24 బ్యాచ్ కి చెందిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏజెన్సీలకు రెన్యువల్స్ ఇవ్వకుండా ఔట్సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు.ఇప్పటికే ఆరు నెలల వరకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.రెండు లక్షల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి ఈపీఎస్ ఈఎస్ఐ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి విన్నవించారు.ఈ కార్యక్రమంలో షేక్ చాంద్ బాషా,శ్రీనివాస్,రాము,బాబు తదితరులు ఉన్నారు

# బ్రహ్మోత్సవాలను కట్టుదిట్టంగా నిర్వహించాలి





### అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలి–డిఎస్పీ

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంగా పని చేయాలని డిఎస్పీ శివ రాంరెడ్డి అధికారులకు సూచించారు. బ్రహ్మోత్స వాల నేపధ్యంలో నేటి నుండి ఉత్సవాలు ముగిసే వరకు దేవాలయ పరిసర ప్రాంతాలను తమ అధినంలోకి తీసుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. భక్తుల భద్రత విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అనేక ప్రాంతాల నుండి తరలి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వసతులు ఏర్పాట్లను సంబంధిత అధికారులు చూస్తున్నారని అన్నారు. వైద్య, రక్షణ, రవాణా అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంగా పని చేసి ఉత్సవాలను విజయ వంతం చేయాలని ఆయా శాఖలకు సూచించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో సుమారు 1500కి పైగా సిబ్బంది పాల్గొంటున్నారని, భద్రతకు 1000 మంది పోలీసు సిబ్బంది, ఏర్పాట్ల నిర్వహణ కోసం సిబ్బంది అధికారులతో కలిసి మరో 500మంది భక్తులకు సేవలందించనున్నారని , మండల స్థాయి అధికారులను జాతరలో డిప్యుటేషన్‌పై నియమిస్తున్నామని, భక్తులకు సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కళ్యాణము జరిగే ప్రదేశంలో తొక్కిసలాట జరుగకుండా నిబంధన ప్రకారమే వివిపిలను, కళ్యాణంలో పాల్గొనే భక్తులను అనుమతి స్తామని తెలిపారు. దేవాలయ సందర్శన కోసం నూతనంగా క్యూలైన్లు ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా చెర్వుగట్టును 500 సిసి కెమెరాలతో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఎస్పీ, ఆర్‌డిఒ లతో కలిసి ఈ వారంలో రోజుల పాటు ఉత్సవాల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్షలు జరుగు తాయని తెలిపారు. కొండపైన, కింద కలిపి మొత్తం ఆరు ప్రదేశాలలో భక్తులకు విశ్రాంతి సదుపాయాలు కల్పించామని, జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా మొబైల్ మరుగు దొడ్లు , మంచి నీటి సదుపాయం కల్పించామని తెలిపారు. దేవాదాయ, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యు ఎస్, ఇతర శాఖ అధికారులు సమన్వయం తో పని చేస్తూ భక్తులకు సేవలం దించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, సిఐ, ఎస్సై, దేవాలయ కార్య నిర్వహణాధి కారి, ఆలయ అధికారులు తదితర సిబ్బంది, పాల్గొన్నారు.

**ఉత్సవాలలో భాగంగా నేడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు బ్రహ్మోత్సవాల అంకుర్పాణ కార్యక్రమంలో పాల్గొని వేదోక్తంగా కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.**

**బ్రహ్మోత్సవాలలో నేడు** నేడు విశిష్ట, మరియు ప్రత్యేక అతిధుల మరియు అనేక మంది విశిష్ట అతిథులు, అధికారుల సమక్షంలో బ్రహ్మోత్స వాలను ప్రారంభిస్తారు. ఉదయం 10 గంటలకు వేదమంత్రోచ్ఛరణ, యాగశాల ప్రదక్షిణ, గణపతి పూజ, రుద్రాభిషేకము, పంచగవ్య పూజ, దీక్షాధారణ, అఖండ స్థాపన, త్రిశూల పూజ, నీరాజన మంత్రపుష్పార్చన తీర్ధ ప్రసాద వినియోగములు. సాయంత్రం మృత్సంగ్రహణ, అంకురార్పణ, ప్రధాన కళశారాధన, మదనాగ్నిచే అగ్ని ప్రతిష్ఠాపన, ఆవరణహోమము, మాలమంత్ర హోమములు, ధ్వజారోహణం, శాలాబలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగ ములు, రాత్రికి స్వామి అమ్మవార్ల దివ్యవైభవ కళ్యాణోత్స వములు ఘనంగా నిర్వహించ బడును. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి అమ్మవార్లకు తలంబ్రాల బియ్యం, పట్టు వస్త్రాలను అందించనున్నారు.




## లక్షల డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు



**నకిరేకల్ ప్రభాతవార్త** ఫిబ్రవరి 3ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరించిన మాచర్ల సైదులు సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న ఎల్. బి స్టేడియం నుంచి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే లక్షల డప్పులు వేల గొంతులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ని ఆవిష్కరణ చేయడం జరిగింది... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి ఇంటి నుంచి మాదిగ బిడ్డ జబ్బుకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకోవాలి మాదిగల శక్తిని చాటి చరిత్రను సృష్టించాలని కోరారు... ఈ కార్యక్రమంలో లీళిశిలీ జాతీయ నాయకులు మాచర్ల సైదులు, లీళిశిలీ ఉపాధ్యక్షులు బోడ సునీల్, లీళిశిలీ ప్రధాన కార్యదర్శి మాచర్ల సుదర్శన్, లీళిశిలీ మండల అధ్యక్షులు గాదె రాజు, మండల ఉపాధ్యక్షులు చిట్టి పాక్ అంజయ్య, లీళిశిలీ మండల కార్యదర్శి చేట్టి పెల్లి వెంకన్న, మాచర్ల ప్రతాప్, కారపాటి అంబేద్కర్, వేముల శ్రావణ్, చేట్టిపెల్లి సైదులు మాదిగలు తదితరులు పాల్గొన్నారు...

## ఊరూరా స్వాగత తోరణాలు

### ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్ర ం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల స్వాగత తోరణాలను అన్ని ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసి స్వాగతం పలుకుతున్నారు దేవస్థానం వారు. ఈ నెల 2 నుండి ప్రారంభం అయిన ఉత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టాలైన స్వామి వారి కళ్యాణోత్సవం, అగ్నిగుండాలకు అనేక ప్రాంతాలనుండి ఆశేషంగా భక్తులు తరలి వస్తారు కావున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

## సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

రామలింగేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గట్టుపై ఉన్న స్వామి వారి ప్రధాన ఆలయంతో పాటు ఇతర దర్శనీయ స్థలాలను, గట్టు కింద అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. నంది విగ్రహం, ప్రధాన ఆలయ గాలిగోపురం, మహామండపం, పార్వతీ అమ్మవారి ఆలయ గోపురం, మెట్ల దారిలో ఉన్న రాజగోపురాలకు రంగులద్ది విద్యుత్ దీపాలతో అలంకరించడంతో బ్రహ్మోత్సవ వైభవాన్ని చాటుతున్నాయి. ఇప్పటికే అనేక ప్రాంతాల నుండి వస్తున్న భక్తులతో కిక్కిరిసి పోతుంది. పారిశుధ్య సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా నార్కట్‌పల్లి, కట్టంగూరు, యల్లారెడ్డిగూడెం, గ్రామాల



పంచాయితీ సిబ్బంది సేవలను తాత్కా లికంగా వినియోగించు కుంటున్నారు. ఉత్సవాలు పూర్తయ్యేవరకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కరోనా, స్వైన్ ఫ్లూ, ఇంకా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా గట్టు పైన, కింద ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో నిరంతర అత్యవసర వైద్య సేవలను అందిస్తున్నారు. చెర్వుగట్టుకు చేరుకునే అన్ని మార్గాలలో కూడా పెద్ద పెద్ద తోరణాలను ఏర్పాటు చేసి దేవస్థానం వారు భక్తులకు స్వాగతం పలుకున్నారు. శాంతి భద్రతలు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఎస్పీ, డిఎస్పీల పర్యవేక్షణలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు నార్కట్‌పల్లి ఎస్సై డి. క్రాంతి కుమార్ తెలిపారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల విజయవంతానికి పిలుపు : ఎంఆర్‌పీఎస్

### చిన్నకాపర్తి ఎంఆర్‌పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు



**చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ హైదరాబాదు సచివాలయం ముందు ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు డప్పుతో కదలి రావాలని ఎంఆర్‌పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ, జిల్లా ప్రధానకార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఎంఆర్‌పీఎస్ గ్రామశాఖ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్లో ఎంతో వెనుకబడిన మాదిగలు, ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్ తో మూడు దశాబ్దాల పాటు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సారధ్యంలో రాజీలేని పోరాటాన్ని నిర్వహించినట్లు గుర్తు చేశారు. రాజ్యాంగ ధర్మాసనం నిర్ణయం మేరకు వర్గీకరణ జరుగుతుందని భావిస్తున్న తరుణంలో కొన్ని శక్తులు అడ్డుకొంటున్నాయని, వారి కుట్రలను తిప్పి కొట్టేందుకు చేపట్టిన వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మాదిగలపై ఉందన్నారు. ఇది పిల్లల భవిష్యత్తు కోసం సాగించే పోరాటమని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం, ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావం ముందు 45 ఏళ్లలో మాదిగలకు కేవలం 18 వేల ఉద్యోగాలు రాగా... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో 2000 2004 సంవత్సరాల మధ్య రిజర్వేషన్ల ప్రకారం 22వేల ఉద్యోగాలు సాధించినట్లు వారు గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొట్ట మొదటగా తెలంగాణలోనే అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేస్తున్నారో మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, ఎంఆర్‌పీఎస్ గ్రామశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

### ఎంఆర్‌పీఎస్ చిన్నకాపర్తి అధ్యక్షుడిగా వలిగొండ సత్యనారాయణ ఎన్నిక



వలిగొండ సత్యనారాయణ
ఎంఆర్‌పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు, చిన్నకాపర్తి

మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆసంఘం సభ్యులు, నాయకుల సమక్షంలో ఆదివారం ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షుడిగా వలిగొండ సత్య నారాయణ మాదిగ, ఉపాధ్యక్షుడిగా బోయ లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా గంధం రవి, కార్యదర్శిగా పొలిమెర శంకర్, సహాయకార్యదర్శిగా సుక్క కుమార్, ప్రచారకార్యదర్శిగా పొలిమెర శ్రీధర్, గౌరవ సలహాదారులు వలిగొండ రామచంద్రం, పెర్క ఈశ్వరయ్య, పెర్క సైదులు, దేశపాక సైదులు, హెచ్చు మారయ్య, కార్యవర్గ సభ్యులుగా హెచ్చు స్వామి, పొలిమెర దశరథ, పెర్క సైదులు, చుక్క గణేష్, వడ్డేపల్లి శ్రీను, వడ్డేపల్లి నగేష్, దేశపాక శ్రవణ్, వలిగొండ సురేష్, పొలిమెర నరసింహా, పెర్క రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 3*

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికలకు సంబంధించి వివిధ మాధ్యమాల ద్వారా జారీ చేసే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) మీడియా సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం సి ఎం సి ద్వారా ప్రతిరోజు వార్తాపత్రికలు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ప్రచురితమయ్యే చెల్లింపు వార్తలు ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి , వ్యతిరేక వార్తలు, అనుకూల వార్తలు తదితర వాటిని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతిని జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి చెల్లింపు వార్తలకు అవకాశం ఇవ్వకుండా చూడాలని కోరారు. అలాగే మీడియా సెంటర్ ద్వారా ప్రతిరోజు ఎన్నికలకు సంబంధించిన వార్తలను ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా కు చేరవేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసే నియమ, నిబంధనలను రాజకీయ పార్టీలతో పాటు, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులందరూ తప్పనిసరిగా పాటించా లన్నారు. రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని చెప్పారు. పోలింగ్ ముందు విధించే సైలెన్స్ పీరియడ్ లో సైతం నిబంధనలు అన్నింటిని పాటించాలని ఆమె కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఎంసీఎంసి సభ్యులు కోటేశ్వర రావు, ఎంసీఎంసీ సభ్యులు శేషాచార్యులు, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్ తదితరులు ఉన్నారు.



# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల విద్యార్థినులను విద్య,క్రీడలు, అంశాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

కేజీబీవీల అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 3** సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కేజీబీవీ ప్రత్యేక అధికారులతో కేజీబీవీ లోని విద్యార్థుల ఆహారం, విద్య,నిర్వహణ, తదితర అన్ని అంశాలలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా కేజీబీలలో చదివే విద్యార్థినిలను అన్ని అంశాలలో తీర్చిదిద్ది వారిని మంచి సామర్థం ఉన్నవారిగా తయారు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి జేఈఈ మెయిన్స్, ఎన్ఐటి, నీట్ తదితర ఎంట్రన్స్ పరీక్షలకు వారిని సన్నద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో ప్రతిభ కలిగిన ఎంపికైన విద్యార్థులకు మంచి కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి 5 విద్యార్థినులకు సైన్స్ ఎక్స్పోలకు తీసుకు వెళ్లే విధంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. కేజీబీవీ ల అంతర క్రీడా పోటీలు తోపాటు, జోనల్ స్థాయిలో నిర్వహించే క్రీడలలో విద్యార్థినిలు మంచి ప్రతిభ కనపరిచి క్రీడలలో రాణించే విధంగా వారిని తయారు చేయాలన్నారు .జె ఈ ఈ,ఎన్ ఐ టి, నీట్ తదితర పరీక్షలకు ఎన్ సి ఆర్ టి పుస్తకాలు ఇవ్వటం జరుగుతుందని, ఇందుకు పాఠశాల వారీగా జాబితా రూపొందించాలన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జి సి డి ఓ సరిత, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, తదితరులు ఉన్నారు




## మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 03:*



మహిళా సంఘాల ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం అని అడిషనల్ డి ఆర్ డి ఓ శారద అన్నారు సోమవారం మండల పరిధిలోని నెల్లికల్ రాజవరం గ్రామాలల్లో గవర్నమెంట్ ఆదినంలో ఉన్నటువంటి బంజర భూములల్లో రెడ్ కో డిఎం పాండురంగ రావు మరియు ఎమ్మార్వో అనీల్ కుమార్ ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయుటకు తద్వారా మహిళా సంఘాల అభ్యున్నతికి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ల్యాండ్ వెరిఫికేషన్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఎం నర్సింహ సి సి లు తంగామణి విజయ్ గ్రామ సంఘం అధ్యక్షురాలు, వి ఓ ఏ మొగలమ్మ సర్వేయర్ నాగసాయి ఆర్ ఐ లక్ష్మీకాంతం తదితరులు పాల్గొనడం జరిగింది

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

**కట్టంగూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** మండలంలోని పామనుకుండ్లకు చెందిన కొరివి యాదయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సోమవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నీరు మున్నీరు అవుతున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వీరేశం వెంట పట్టాంగురు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, పామనగుండ్ల మాజీ సర్పంచులు కొరివి యాదగిరి, పులిగిల్ల అంజయ్య, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందారు కృష్ణయ్య, కనుకుల ధర్మారెడ్డి, బందారు ఆనంద్, కొంపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణోత్సవానికి ముస్తాబైన లక్ష్మీనారాయణుడు

### ఈనెల 8 న స్వామివారి కల్యాణం

### ఐదు రోజులపాటు ప్రత్యేక యాగాలు, పూజా కార్యక్రమాలు


**కట్టంగూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయం ప్రత్యే కతను సంతరించుకుంది. కొలిచిన వారి కొంగుబంగారంగా కోరిన కోరికలు తీర్చే స్వామిగా ఈ ఆలయంలోని లక్ష్మీనారాయణుడు ప్రసిద్ధి గాంచారు. దశాబ్దాలుగా విరాజిల్లుతున్న ఈ ఆలయంలో ప్రతి మాఘ మాసంలో వచ్చే భీష్మ ఏకాదశి రోజున లక్ష్మీనారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 8 వ తేదీన స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు.

### ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 4 వ తేదీ నుంచి ఐదు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక యాగాలు, పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసు శర్మ ఆధ్వర్యంలో ఈ క్రతువులను వైభవంగా జరిపించనున్నారు. ఈనెల 4న తేదీన గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్స వాల అంకురార్పణ, అఖండ దీపారాధన, యాగశాల ప్రారంభ పూజలను నిర్వహిస్తారు. 5 న గణపతి హోమం, దుర్గా నవగ్రహ హోమం, పూజ కార్యక్రమాలు, 6 న రుద్ర సహిత రుద్ర హోమం, శ్రీ లక్ష్మీ నారాయణ హోమం, 7 న లక్ష్మీ గణపతి హోమం ఉత్స వ మూర్తులకు కుంకుమార్చన పంచాభిషేకాలు మంగళ స్నానాలు,8 వ తేదీన భీష్మ ఏకాదశి పర్వదినాన వార్షిక లక్ష్మీనారాయణ హోమ కార్యక్రమంలో భాగంగా మహా యజ్ఞం, పూర్ణాహుతి, ఎదుర్కోలు ఉత్సవం, సాయంత్రం ఐదున్నర గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్స వాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. వార్షిక బ్రహ్మోత్స వాల సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఆలయానికి నూతన రంగుల దదంతో పాటు విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ స్వాగత ద్వారం వద్ద విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శివ పార్వతుల భారీ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కళ్యాణోత్స వానికి ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్ తెలిపారు. కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.







# తుంగతుర్తి ఎమ్మెల్యే పై తిరుగుబాటు

**సమావేశానికి అనుమతి ఇవ్వొద్దని ఎమ్మెల్యే వర్గం,**

**ఇచ్చి తీరాల్సిందేనంటూ కోమటిరెడ్డి వర్గం**

**ఎట్టకేలకు అనుమతి ఇచ్చిన పోలీసులు**

**మోత్కూర్ లో టెన్షన్.. టెన్షన్..**

*మోత్కూర్ ,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త.*





తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కు వ్యతిరేకంగా నిర్వహించిన నియోజకవర్గం అసమ్మతి నేతల సమావేశం ఉద్రిక్తత వాతావరణం నడుమ కొనసాగింది. సోమవారం మోత్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశానికి తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు . ఈ సమావేశం మోత్కూర్ ఎల్ ఎన్ గార్డెన్ నిర్వహించారు .ఈ సమావేశానికి హాజరైన కీలక నేతలతో పాటు సామాన్య కార్యకర్తలు సైతం అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే పై అసమ్మతి గళం విప్పడం తో సమావేశం మందిరం ఒక్కసారి వేడెక్కింది .తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ను గత కొద్దిరోజులుగా తీవ్రంగా కార్యకర్తలు బాహాటంగా నే విమర్శిస్తున్నారు. పిల్లి మెడలో గజ్జ కట్టాలన్న సామెతగా ఎలకలన్నీకూడి పిల్లికి గజ్జకట్టినట్టుగా ఎమ్మెల్యే పై ఏకంగా అసమ్మతి సమావేశం నిర్వహించడంలో నియోజకవర్గాల కార్యకర్తలు సఫలమైనట్టే చెప్పొచ్చు .సమావేశానికి పోకూడదని ,ఎమ్మెల్యే అడ్డుపడ్డ ,తన అనుచరులు బెదిరించినా ఐదు వేల మంది జన సమీకరణతో భారీగా సమావేశం నిర్వహించడం గమనార్హం. మాట్లాడిన ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే ను తీవ్రంగా విమర్శించడం తో పాటు తన కుమారులతో కమిషన్లను వసూలు చేస్తూ రాజకీయం చేస్తున్నాడని కరుడుగట్టిన కాంగ్రెస్ నేతలు ఆరోపణలు గుప్పించారు. పార్టీ సభ్యత్వం లేకున్నా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి ల మాటలు నమ్మి మందుల సామేలును అక్కున చేర్చుకుని అత్యధిక మెజార్టీతో గెలిపించిన కార్యకర్తలనే కాల నాగు ల్లా కాటేస్తున్నాడని, నాయకుల, కార్యకర్తలపై కేసులు పెట్టిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తూ సమావేశానికి హాజరైన కొంతమంది నాయకులు కంటతడి పెట్టుకున్నారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా పనిచేసినందుకు కేసులు ఎదుర్కొన్నామని ,అధికారంలోకి వచ్చిన తర్వాత మందుల సామెల్ బాధతో నియోజకవర్గంలో పోలీసు రాజ్యం నడుస్తుందని తీవ్రంగా దుయ్యపట్టారు. పోలీసులైన మానవతా దృక్పథంతో మాకు న్యాయం చేయాలని పలువురు నాయకులు ఉపన్యాసంలో ఆవేదన వ్యక్తం చేశారు .మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ మాట్లాడుతూ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని అధిక్కారలోకి వచ్చిన ఎమ్మెల్యే మందుల సామెల్ శ్రీకాంతాచారి వర్ధంతికి రాకుండా ఉద్యమకారుని కుటుంబాన్ని హింసించిన రాక్షసుడుగా మిగిలాడని ఆవేదన వ్యక్తం చేశారు .ఆద్యంతం ఉత్కంఠంగా సాగిన సమావేశంలో ప్రతి ఒక్క కార్యకర్త ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ తీవ్రంగా విమర్శించారు. సమావేశానికి హాజరైన ప్రతి కార్యకర్త ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని ,ఎమ్మెల్యేతో సంబంధం లేకుండా బీఫారాలు తెచ్చుకొని కాంగ్రెస్ ను గెలిపించుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీముల్లో ఎమ్మెల్యే చూపిన వివక్షతను పక్కకు పెట్టి గ్రామ కమిటీల ,ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసుకొని కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటామని పలువురు నాయకులు మాట్లాడారు . తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి బాధ్యతలు అప్పగించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు .నియోజకవర్గం పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ మంత్రి ఆర్ .దామోదర్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆశీర్వాదాలతో కార్యకర్తలు ,నాయకులు అందరం ఎమ్మెల్యే తో సంబంధం లేకుండా ముందుకు పోవాలని ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వర్గం ఒకవైపు ,మంత్రి కోమటిరెడ్డి వర్గం గా మరొకవైపు విడిపోయిన వర్గ విభేదాలు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రె స్ కు భారీ నష్టం జరిగే అవకాశాలు లేకపోలేదని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లాను సందర్శించిన జాతీయ రక్షణ కళాశాల ప్రతినిధులు

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*



నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజీక్ స్టడీస్" టూర్ లో భాగంగా జాతీయ రక్షణ కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ మేజర్ జనరల్ సామర్ధ్ నాగర్ ఆధ్వర్యంలో వివిధ దేశాలకు చెందిన 16 మంది ప్రతినిధులు నేడు యాదాద్రి భువనగిరి జిల్లాను సందర్శించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా సోమవారం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని అనంతరం భూదాన్ పోచంపల్లి లోని టూరిజం మ్యూజియంలోని చేనేత కళాకారుల నైపుణ్యాలను, చేనేత విశిష్టతను స్వయంగా వీక్షించారు, అదేవిధంగా సాయని భరత్ కు చెందిన చేనేత యూనిట్ ను సందర్శించి ఇక్కత్ చీరల తయారీలో నూలు దారం నుండి చీర తయారయ్యే వరకు గల వివిధ దశలను శ్రద్ధాసక్తులతో చూసి, నైపుణ్యతను గమనించి కొనియాడారు, పోచంపల్లి చేనేత సహకార సంఘంలోని చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. అక్కడినుండి చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో గల ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కును సందర్శించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్క్ యొక్క వివరాలను విశిష్టతను తెలుసుకున్నారు అదేవిధంగా జిల్లా యొక్క వివిధ శాఖల వివరాలను సహాయ సంచాలకులు(ఇండస్ట్రియల్) వివరించడం జరిగింది. ఇట్టి పర్యటనలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ గంగాధర్, ఆర్డీవో కృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, ఆర్ డిడి చేనేత, జౌళి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో 1005 కోట్ల రుణమాఫీ

**సన్న రకాలు దిగుబడిపై రైతులు ఆందోళన చెందవద్దు..**

**చలి ప్రభావంతో వారికి ముందస్తు పూత**

**దిగుబడి తగ్గితే నష్ట నివారణకు చర్యలు**

*నేరేడుచర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లాలో 127269 మంది రైతులకు 1005 కోట్ల రూపాయల రుణమాఫీ అయిందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు, ప్రస్తుత రబిలో మండలంలో సన్న రకాలు సాగు చేసిన రైతుల వరి పంటలో ముందస్తు పూత రావడంతో రైతులు ఆందోళన చెందుతుండగా సోమవారం మండల వ్యవసాయ అధికారి జావీద్ తో కలిసి పెంచికల్ దిన్నె గ్రామంలోని రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాలో సుమారు ఇంకా సుమారు80 వేల రైతులకు రుణమాఫీ కావలసి ఉందని పేర్కొన్నారు, కొంతమంది రైతులకురెండు లక్షల లోపు రుణాలు సాంకేతిక కారణ వల్ల మాఫీ కాలేదని తెలిపారు, సాంకేతిక సమస్యపై రైతులు ఆయా బ్యాంకులను సంప్రదించాలన్నారు, జిల్లాలో సన్న రకాలు సాగుచేసిన రైతు లు దిగుబడి తగ్గి నష్టపోతామని ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు,ప్రైవేట్ కంపెనీలకు చెందిన సన్న రకం వరి విత్తనాలు చింట్లు, చిట్టి, పొట్టి, 101 తదితర 25నుండి 30 కంపెనీలకు చెందిన విత్తనాలు కొనుగోలు చేసి4.82 లక్షల ఎకరాలకు గాను 3 మూడు లక్షల ఎకరాలలో సన్న రకాలసాగు చేసినట్లు తెలిపారు. ఈ రకాలు సాగు చేసిన పొలాలలో గడువు కంటే ముందుగా తల్లి కర్ర, పైరు ఎదగక ముందే పొట్టదశకు చేరుకుంటున్నాయని దీంతో దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. నవంబర్ 15 కంటే ముందుగా నాట్లు వేసిన పొలాలలో ఈ సమస్య అధికంగా కనిపించినట్లు తెలిపారు. చలి ఎక్కువగా ఉండడంతో పాటు పగలు సమయం తక్కువగా ఉండడం కూడా ఈ పరిస్థితికి కారణమన్నారు. అదనంగా యూరియా, నత్రజని ఒక దోసు తో పాటు వెస్టేజీ ఎకరాకు 5 కేజీల చొప్పున వాడితే పూతదశ ఆగి పిలకలు పెరుగుతాయన్నారు. దీంతో దిగుబడి పెరిగి నష్ట నివారణ తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. అయినప్పటికీ దిగుబడి తగ్గినట్లయితే సంబంధిత కంపెనీల నుండి నష్ట నివారణకు సిఫారసు చేస్తామన్నారు. ఈ సమస్యపై ఫిర్యాదు వచ్చిన వెంటనే కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందంతో క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి నివేదికలు రూపొందించి కంపెనీలకు నోటీసులు ఇచ్చి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా చూస్తామన్నారు. అనంతరం నేరేడుచర్ల లోని పలు ఎరువుల దుకాణాలలో నిల్వలను రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి స్నేహలత పాల్గొన్నారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న అన్ని స్కూల్స్, సంక్షేమ హాస్టళ్లలో మాత్రలు వేయించాలి. తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,0,1560 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు, వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు.1 సం పిల్లలకు1/2( ఆఫ్ టాబ్లెట్) 2నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండటం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్త హీనతను గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగుల చనిపోతాయని, ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ కోటాచలం డిఇఓ అశోక్ డి డబ్ల్యూ నరసింహారావు ఏంటి ఈ పి డాక్టర్ నజియా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కోదాడ జయమనోరి డి ఎస్ సి డి ఓ కే లత ఇండస్ట్రియల్ సీతారాం పిడి మెప్మా 3 రేణుక మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి హుజూర్నగర్ రమాదేవి కోదాడ యాకుబ్ పాషా నేరేడుచర్ల కమిషనర్లు పాల్గొన్నారు.

## గ్యాస్ లీక్ తో మంటలు చెలరేగి పానీపూరి బండి దగ్ధం

*తుంగతుర్తి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

గ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు చెలరేగి పానీపూరి బండి దగ్ధమైన ఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గిరిజన కుటుంబానికి చెందిన ఆంగోతు వీరన్న పానీపూరి బండి మెయిన్ రోడ్డుపై నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో పానీపూరి చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ నుంచి ఒక్కసారే గ్యాస్ లీక్ అవడంతో స్టౌవ్ బర్నాల్ నుండి మంటలు చెలరేగాయి. దీంతో పానీ పూరి బండి అగ్నికి ఆహుతి అయింది. ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## యాదవ సంస్కృతికి ప్రతిబింబమే పెద్దగట్టు జాతర

**-నిధుల విడుదల పట్ల మిర్యాలగూడ యాదవ సంఘం హర్షం**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



యాదవ సంస్కృతి సంప్రదాయాల ప్రతిబింబమే పెద్దగట్టు (దురాజ్‌పల్లిగొల్లగట్టు) జాతర అని తెలంగాణ పిసిసి సభ్యులుపగిడి రామలింగయ్యయాదవ్, పొదిల వెంకన్నయాదవ్‌లు అన్నారు. తెలంగాణలోనే అతిపెద్ద జాతర ఏర్పాట్లకు సిఎంరేవంత్‌రెడ్డి రూ.5కోట్ల నిధులు విడుదల చేయడం పట్ల పట్టణ యాదవ సంఘం నాయకులతో కలిసి సోమవారం వారు స్థానిక యాదవ సంఘం భవనంలో హర్షం వ్యక్తం చేసి మాట్లాడారు. ఈనెల 16 నుండి 20 వరకు జరిగే జాతరకు వైభవంగా ఏర్పాట్లు చేసేలా నిధులు విడుదలకు చొరవ చూపిన నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం నాయకులు గౌని రాజా రమేష్‌యాదవ్, పట్టణ యాదవ సంఘం నాయకులు కట్టబోయిన శ్రీనివాస్‌యాదవ్, డిబిఆర్‌యాదవ్, చిమట శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీగోపయ్య సమేత శ్రీ లక్ష్మితిరుపతమ్మ దేవాలయ పనులకుసోమవారం శంకుస్థాపన చేశారు. గురుస్వాములు ఎర్ర శ్రీను, బొజ్జ సైదులు, పొన్నగోని నర్సయ్యల ఆధ్వర్యంలో అర్చకులు భవానిశంకర్‌శర్మ ప్రత్యేక పూజలు జరిపి అనంతరం గ్రామస్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలందర్‌రెడ్డి,చనగాని సైదులు, రమేష్, నారాయణరెడ్డి, అనంతుల నాగరాజు, గురుస్వాములు పొడిశెట్టి గిరి, బొజ్జ రమేష్, జిల్లా శ్రవణ్, పొలిశెట్టి చిట్టి,చందు, భాస్కరావారి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



రానున్న వేసవిలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. సోమవారం ఆమె స్థా నికంగా "ప్రభాతవార్త"తో మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో ప్రజల తాగునీటి అవసరాల కొరకు మిషన్ భగీరథ, వివిధ స్కీంబోర్లు, చేతి పంపుల ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి వనరుల వినియోగంలో ఏమైనా మైనర్ మరమ్మతులు, ఇబ్బందులు ఉంటే సంబంధిత పంచాయతీ కార్యదర్శి అక్కడికక్కడే పరిష్కరించాలని, వారు గ్రామాలలో అందుబాటులో ఉంటూ తాగునీటి వనరులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన మరమ్మతులు చేయించాలన్నారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో మండల పంచాయతీ అధికారి నారాబత్తోజ్ సుధీర్ కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్ బోడ మోహన్ గాంధీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కొరకు గ్రామాలలో తాగునీటి వనరులను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. గ్రామాలలో చేతిపంపుల మరమ్మత్తులతోపాటు గేట్ వాల్స్ ఏర్పాటు చేయడం, పైపులైన్ల లీకేజీలను నియంత్రించి అందరికీ తాగునీరు అందించేలా పనిచేయాలన్నారు.

## తహసీల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

:మాడుగులపల్లి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త



.గత కొంత కాలంగా, మాడుగులపల్లి తహసీల్దార్ కార్యాలయం లో, (డి టీ) డిప్యూటీ తహసీల్దార్ లేక అధిక పనిభారం ఇతర రెవిన్యూ అధికారులపై పడుతుండటంతో, మండలానికి, (డి టీ) ని నియమించలన్న వినతుల మేరకు,మాడుగులపల్లి రెవెన్యూ కార్యాలయానికి డిప్యుటీ తహసీల్దార్ గా,కత్తు లసైదులు ను నియమించగా, శనివారం నాడు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మాడుగులపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెం ల నర్సింహా, కాంగ్రెస్ నాయకులు వాంకు దోతూ యాదగిరి, చిట్యాల సురేందర్ లు, మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా, డి టీ మాట్లాడుతూ చట్ట పరిధిలో, ప్రజా సమస్యల పట్ల , రైతుల సమస్యల పట్ల, అన్ని ప్రభుత్వ పనిదినాలలో,అందుబాటులో ఉండి పని చేస్తానని మాట్లాడారు.

## వర్గీకరణే లక్ష్యంగా మాదిగలందరూ కదలిరావాలి

మిర్యాలగూడ. ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా మాదిగలందరూ ఐక్యంగా కదిలి తమ శక్తిని చాటిచరిత్ర సృష్టించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పిఎస్) కేంద్ర కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం మాదిగ అన్నారు. ఈనెల 7న హైదరాబాద్ ఎల్బీ స్టేడియం నుంచి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు సామాజికవేత్త ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించనున్న వేల గొంతులు లక్ష డప్పు లు సన్నాక సమావేశంలో సోమవారం ఈ మేరకు సాంస్క ృతిక మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ మచ్చ ఏడుకొండలు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సంద్ర నాగరాజు, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మదుపు శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కొరకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, అందులో భాగంగానే మాదిగ అందరూ ఐక్యంగా ఈ కార్యక్రమానికి డప్పులతో కదిలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ రామంజి సైదులు, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు దైద శీను మహాకాళి సురేష్, ఎం ఈ ఎఫ్ జిల్లా కార్యదర్శి వద్దే రాజు, చింతా మధు, దైద సురేష్ సల్మాన్ కిరణ్ కుమార్ రామంజి సైదులు మాదిగ, సుధాకర్, శ్రీకాంత్, సూరయ్య, సందీప్ తదితరులున్నారు. రామంజి సైదులు మాదిగ, సుధాకర్, శ్రీకాంత్, సూరయ్య, సందీప్ తదితరులున్నారు.

## ఘనంగా మహారాజ్ బోగ్ బండార్



మిర్యాలగూడ. ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

గిరిజనులందరూ సంఘటితంగా సంస్క ృతి సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని సేవ్ సాద్ దేవాలయం పీఠాధిపతి ఆంగూర్ భగవాన్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని సీత్యా తండ గ్రామంలో జరిగిన గిరిజనుల ఆరాధ్య దైవం సేవాసాద్( బుడియా బాపు ) మహారాజ్ బోగ్ బండార్ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పరిసర గ్రామాల గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దానా వత్ చి ట్టి బాబు, సామా నాయక్, హనుమా, రెడ్యానాయక్ నాయక్ బాలాజీ నాయక్,యాదగిరి నాయక్, నరసింహా బీమా మానవ సౌజన్య రంగ, అనసూయ తదితరులు పాల్గొన్నారు

## వన్ టైమ్ లోన్ సెటిల్మెంట్ కు అవకాశం

.మాడుగులపల్లి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త




.తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మొండి బకాయిలుగా ఉన్న, క్రాప్ లోన్, పొదుపు సంఘం లోన్ లకు, వన్ టైమ్ సెటిల్మెంట్ కు అవకాశం కల్పిస్తున్నట్లు, ఆగామోత్కూర్ శాఖ,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దేవా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఘతంలో, లోన్ లు తీసుకొని మార్చి 31,2024 తారీకు వరకు కట్టని మొండి బకాయిలు, వ్యవసాయ లోన్ లు అయితే, గత నాలుగు సంవత్స రాలనుండి కట్టకుండా వున్నవి, పొదుపు సంబందించిన సంఘం లోన్ లు అయితే, గత మూడు సంవత్సరాలనుండి కట్టకుండా ఉన్న మొండి బకాయిలను, వన్ టైమ్ సెటిల్మెంట్ కింద క్లియర్ చేసుకునేందుకు, జనవరి 28 నుంచి 28 ఫిబ్రవరి 2025 వరకు కల్పిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని మహిళలు, రైతులు, ఖాతాదారులు వినియోగించుకోవాలని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు టిడిపి నాయకుల పరామర్శ

..మోతె.....ఫిబ్రవరి 3 ప్రభాతవార్త..

.మండలంలోని నరసింహాపురం, నేరేడువాయి, గ్రామాల్లో ఇటీవలే మృతి చెందిన పాల్వాయి విశ్వనాథం, దారమల్ల మధు చిత్రపటాలకు సోమవారం టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బయ్యు నారాయణ, కోడె వాసు, మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

:మాడుగులపల్లి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త.

మండలం లోని, సాగర్ నియోజకవర్గం లోని గ్రామలైన, ధర్మపురం, కేశవాపురం, నారాయణ పురం కన్నెకల్, మాచన పల్లి, గోపాలపురం, అభంగా పురం, గారకుంట పాలెం,పూసల పాడు, తదితర గ్రామాల కాంగ్రెస్ నాయకుల తో, గ్రామాల లో ఉన్న ప్రజా సమస్యలు, పలు అంశాలపై కార్యకర్తలతో సమావేశం లో చర్చించిన, సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, ఈ సమావేశం లో, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కొండేటి మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి,జిల్లా (ఐ టీ) సెల్ అధ్యక్షులు మల్లె లింగా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామశాఖల అధ్యక్షులు, భాస్కర్ రెడ్డి, దశరథ, గద్దల శేఖర్, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, కొండేటి శంకర్, పగిళ్ల వెంకన్న మారెపల్లి లక్ష్మిమ, కటికం చెన్నయ్య, లక్ష్మా రెడ్డి, యాదగిరి రెడ్డి, బిక్షం రెడ్డి, మోహన్, లింగా రెడ్డి, నర్సి రెడ్డి యాదగిరి, నాగ చారి తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ భక్తులు దేవాలయంలో అధిక సంఖ్యలో పాల్గొని సరస్వతిదేవి అమ్మవారిని పట్టువస్త్రాలు, పూలమాలలతో చక్కగా సర్వసుందరంగా అలంకరించి పంచా మృతాలతో అభిషేకాలు, అర్చనలు,ప్రత్యేక పూజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. అలాగే పలువురు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, మహిళ భక్తుల లలిత సహస్రనామపారాయణాలు చేశారు. త్వరలో పరీక్షలు రాయబోతున్న 10వ



తరగతి విద్యార్థులు అనేకమంది సరస్వతిదేవి అమ్మవారికి పూజలుచేసి పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి దయానంద్,అర్చకులుపురుషోత్తమశర్మ, దేవాలయ కమిటి సభ్యులు,మహిళ భక్తులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపట్ల అప్రమత్తత జాగరూకత అవసరం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

నేడు దేశంలో క్యాన్సర్ వ్యాధి ప్రజలను పట్టి పీడిస్తున్న భయంకరమైన వ్యాధి అని దాని పట్ల అప్రమత్తత, జాగరూకత అవసరమని సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు జిట్టా శ్యామ్‌కుమార్, మారుతి ప్రసాద్‌లు అన్నారు. సోమవారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూర్‌నగర్ న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో కక్షిదారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ వ్యాధి ముఖ్యంగా మహిళలలో వ్యాపిస్తూ వారు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారని, పురుషులు గొంతు క్యాన్సర్‌కు లోనవుతున్నారని అన్నారు. జీవన విధానంలో వచ్చిన మార్పు, ఆహారపు అలవాట్లు, చెడు వ్యసనాలు క్యాన్సర్ కారకాలుగా మారుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ఆహారం,తినే



వస్తువుల్లో ప్లాస్టిక్ నియంత్రణ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా లింగగిరి ఆరోగ్యకేంద్రం వైద్యులు వేణుగోపాల్, యశ్వంత్‌లు క్యాన్సర్ వ్యాధి ఎలా వ్యాపిస్తుందో చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీపీ రేణుకాదేవి,న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,ఎస్. రవికుమార్,కుక్కడపు బాలకృష్ణ,ఎం.ఎస్. రాఘవరావు,నాగేష్‌రాథోడ్,సైదా హుస్సేన్,కుక్కడపు సైదులు,కొట్టు సురేష్ సిబ్బంది శ్యామ్‌కుమార్,సుశీల,పారా లీగల్ వాలంటర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీకి మొండి చెయ్యి

**సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి**

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 సంవత్సర ఆర్థిక బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీకి నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపించారని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో బడ్జెట్ విధానాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ మాత్రమే మళ్లీ ఇచ్చారని ఒక రూపాయి కూడా పెంచలేదని విమర్శించారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలను పెంచడంతోపాటు కూలిని 600 కు పెంచాలని ఎన్నో ఉద్యమాలు చేసిన గ్రామీణ ఉపాధి హామీ చట్టం సమస్యలు పట్టించుకోలేదన్నారు. పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని పట్టణ పేదరిక నిర్మూల కృషి చేయాలని కోరిన కేంద్ర ప్రభుత్వానికి చలనం లేకుండా పోయిందన్నారు.బడ్జెట్లో పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించకుండా రైతులను సామాన్యులను ఇబ్బందుల పాలు చేశారని దుయ్యబట్టారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్ తయారు



చేశారే కానీ దేశంలో ఎక్కువ ఉన్న సామాన్యులను పట్టించుకోలేదన్నారు. విద్య వైద్యం సంక్షేమ రంగాలు బడ్జెట్ వల్ల అభివృద్ధికి దూరమవుతా యి అన్నారు. బడ్జెట్లో ఏపీ, బీహార్ లకు కేటాయింపులు పెంచి తెలంగాణకు మొండి చేయి చూపించటం సరైన పద్ధతి కాదన్నారు. రాజకీయ ప్రయోజ నాలతో బడ్జెట్ కేటా యింపులు జరిగాయనేది వాస్తవం అన్నారు. ఈ బడ్జెట్ ను పూర్తిగా వ్యతిరేకి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ సభ్యులు దుర్గి బ్రహ్మం, నాయకులు శీలం శీను,సిపిఎం మండల కార్య దర్శి పోసనబోయిన హుస్సేన్, చిన్నం వీరమల్లు, పాశం వెంకట నారాయణ, ఇందిరాల త్రివేణి, తురక వీరయ్య పంగ వెంకట్, ఇంటి తిరుపయ్య, ముషం శంబయ్య శీలం వెంకన్న, వెంకట్ రెడ్డి, రేపు ఆకుల వీరస్వామి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఎమ్ ఆర్ పి ఎస్ నూతన కమిటీ ఎన్నిక

*నేరేడుచర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

నేరేడుచర్ల ఎమ్ఆర్ పిఎస్ పట్టణ కమిటీ స్థానిక శివాజీ నగర్ లో సోమవారం సమావేశమై ఈనెల 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి అనంతరం పట్టణ కమిటీ ని ఎన్నుకున్నారు, అధ్యక్షుడిగా ఇంజమూరి పున్నయ్య, ప్రధాన కార్యదర్శిగా ఇంజమూరి శ్రీకాంత్, కార్యదర్శులుగా నందిపాటి మట్టయ్య, ఇంజమూరి శంకర్, ఇంజమూరు ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా అమరవారపు వెంకన్న, అధికార ప్రతినిధిగా బాపట్ల నవీన్, కార్యవర్గ సభ్యుడిగా ఇంజమూరి సురేష్ లను ఎన్నుకున్నారు ఈ సమావేశంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంజమూరి మల్లయ్య,ఎం ఎస్ ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి యడవెల్లి చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను,ఇంజమూరి రాజేష్ ,ఇంజమూరి సైదులు నందిపాటి నరసింహ,ఇంజమూరి గణేష్ ,సిద్ధపంగా రామక్రిష్ణ, ఇంజమూరి సాయి,మహిళా నాయకులు పాల్గొన్నారు,



## తెలంగాణకు నిధులు కేటాయింపులో కేంద్రం వివక్ష

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు నాగేంద్రబాబు**

*నేరేడుచర్లఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై వివక్ష చూపుతూ నిధులు విడుదల చేయ్యలేదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అవిరెండ్ల నాగేంద్రబాబు అన్నారు. ఆయన సోమవారం స్థానిక విలేకర్ల తో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అనే పథమే ఉచ్చరించలేదని ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శమన్నారు. బడ్జెట్ సామాన్యుడికి చేయూతను ఇవ్వాల్సింది పోయి పేదరికంలోకి నెట్టే విధంగా ఉందన్నారు. చిరు ఉద్యోగులు, వ్యాపారులపైన వార్షిక ఆదాయం రూ.12లక్షలు దాటితే ఐటీ పంజా వేసి వారి జీవితాలను కుదేలు చేస్తుందన్నా. కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ నినాదానికి పరిమితం కాకుండా చేతల్లో కూడా చూపించాలని ఆయన కోరారు. అన్నీ రాష్ట్రాలకు సమపాలల్లో బడ్జెట్ ఉండే విధంగా రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు.






## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు,బిళ్వార్చనలు, పంచామృత అభిషేకములు, హోరతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరి గాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు పట్టుబడిన వాహనాల వేలం

**- ఎక్సైజ్ సిఐ జిన్నా నాగార్జునరెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 35 వాహనాలను మంగళవారం వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ జిన్నా నాగార్జునరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో ఈ వాహనాల వేలం నిర్వహిస్తున్నామని వాహనాల వేలంలో పాల్గొనదలచినవారు మంగళవారం ఉదయం 9గం.లకు స్టేషన్‌లో ముందస్తు ధరావత్ రొక్కం చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 5వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ ఆకుల రజిని ఆధ్వర్యంలో వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వ . చిరంజీవి దాకారపు యశస్విత,ఎగడాల కునాల్‌కువారి తల్లులు



అన్నపూర్ణ, లక్ష్మిల సమక్షంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు ప్రమీల,అ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

*గరిడేపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



: మండల కేంద్రమైన గరిడేపల్లి లో సోమవారం లక్ష డబ్బులు వేల గొంతుల సభకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఈనెల ఏడవ తేదీన హైదరాబాద్ నగరంలో జరిగే సభకు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. లక్ష డబ్బులు వేల గొంతులు అనే నినాదంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కళ ప్రదర్శనను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద బిక్షం, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పిట్ట పిచ్చయ్య, జిల్లా నాయకులు ఎడవెల్లి బాటసారి, ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు కడప దేవదానం, మాచర్ల రవి, వేణు, రవి, అశోక్, నరసింహ, సిద్దు, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను మించిన దైవం లేదు

*తుర్కపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

తల్లిదండ్రులను మించిన దైవం లేదని సహజ కవి మెరుగు వెంకట దాస్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో శ్రీ సత్య ప్రకాశానందగిరి స్వాముల వారి 23వ పుణ్య ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాహారోహణ, సత్య ప్రకాశానంద స్వాముల విగ్రహానికి అభిషేకాలు, గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామం, మాతృ పితృల పూజ, మాతృ పితృ సేవ సంకల్పితులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కంటే మించిన దైవం తల్లిదండ్రులేనని అన్నారు. తల్లిదండ్రులను పూజించడం దేవుని పూజించడంతో కంటే ఎక్కువ అని అన్నారౌ ఈ కలియుగంలో తల్లిదండ్రులను పూజించడం డాక్టర్ అంబటి చేన్న కిష్టయ్య విమల దంపతులు చేస్తున్న పూజలు సంతోషకరంగా ఉన్నాయని ,వీళ్లను



ఆదర్శంగా తీసుకొని సమాజం మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కులకర్ణి రమాదేవి, గుడి గంటల రాములు, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహారెడ్డి, వేదానంద స్వామి, యాదగిరి ,నిత్యానంద స్వామి, శోకం వేమన కృష్ణ ,మెరుగు సదానందం, గోధుమ కుంట పోచయ్య, డాక్టర్ శ్వేతా వినోద్, శ్రీలత విద్యాసాగర్, డాక్టర్ సునీత డాక్టర్ అరుణ సాగర్, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,సహజ కవులు, భక్త బృందం, సామాజికవేత్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ చైర్మన్ నాగరి ప్రీతంకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షునికి సన్మానం

*మోత్కూర్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన నాగరి గారి ప్రీతంకు ఇటీవలే యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమించబడిన పైళ్ల సోమిరెడ్డిని తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ సమావేశం లో కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానించారు సన్మాన కార్యక్రమం భారీ ఎత్తున పూలదండలు శాలువాలతో ఎల్ ఎన్ గార్డెన్ నిండిపోయింది సన్మాన కార్యక్రమంలో ఎస్సీ చైర్మన్ నాగరి ప్రీతం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి మాట్లాడుతున్నంత సేపు పార్టీని బతికించుకుంటాం కాంగ్రెస్ను కాపాడుకుంటాం అంటూ నినాదాలు చేశారు కార్యకర్తలకు అండగా ఉంటాము ఆదుకుంటామని మాట్లాడగానే చప్పట్లతో ప్రాంగణమంతా మార్మోగింది సన్మాన చప్పట్లు ఎమ్మెల్యే పై విమర్శలు సమావేశం దద్దరిల్లింది

## మృతుని కుటుంబానికి దాతలు చేయూత

*మోత్కూర్ ఫిబ్రవరి3 ప్రభాతవార్త.*

. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావికి చెందిన పంగ యాకయ్య నిరుపేద కుట ుంబం. యాకయ్య గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధప డుతు ఆర్థిక ఇబ్బందులకు గురై ఇటీవల అనారోగ్యంతో మృతిచె ందాడు. జామచెట్లబావి కొండాపురం వాట్సప్ గ్రూప్ సభ్యులు తక్షణమే స్పందించి విరాళంగా సేకరించిన రూ.70,616 నగదును సోమవారం మృతుని భార్య లక్ష్మి కి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 9 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ధబ్బేటి విజయ రమేష్, వాట్సప్ గ్రూప్ ప్రతినిధులు బీసు భాషా (ఎల్ ఐ సి),మల్లిఖార్జున్,ధబ్బేటి శ్రీనివాస్, బీసు నర్సింహా, రాంబాబు, గనగాని నగేష్, మర్రి వెంకన్న, బొమ్మగాని బిక్షం,మడిపెల్లి కిరణ్,బీసు మల్లేష్, శోభన్ బాబు, నరేశ్, నర్సింహా, శ్రీనివాస్,మచ్చగిరి,మర్రి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కామ్రేడ్ వాసిరెడ్డి సోమిరెడ్డి రెండవ వర్ధంతి

*తిరుమలగిరి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ తిపిరాల శ్రీకాంత్ అధ్యక్షతన తొండ గ్రామము లో కామ్రేడ్ వాసిరెడ్డి సోమిరెడ్డి రెండవ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కామ్రేడ్ ఎల్లముల యాదగిరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ వాసిరెడ్డి సోమిరెడ్డి ధనిక కుటుంబంలో పుట్టిన కమ్యూనిస్టు పార్టీకి ఎర్ర జెండాకు ఆకర్షితుడై, కార్మిక వర్గ దృక్పథము, పేద ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన ప్రజా పోరాటంలో ముందుండి పోరాడినారు. వారి జీవితం అతి సామాన్యంగా పేద ప్రజలతో కలిసి మెలిసి జీవించాడు. వారి బాల్యం నుండి చివరికి చనిపోయేవరకు కమ్యూనిస్టు పార్టీ లోనే కొనసాగాడు. సోమిరెడ్డి జీవితం ఆదర్శప్రాయముగా నేటి యువత తీసుకొని వారి ఆశయాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని పరిపాలించుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అర్హులైన పేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో పరిపాలించుతున్న బిజెపి ప్రభుత్వం దేశంలో మతోన్మాదాన్ని పెంచి దేశాన్ని అల్లకల్లోలం సృష్టిస్తూ రైతు మరియు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య మరియు మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకంగా కార్పొరేట్, పెట్టుబడి మరియు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉందని దీనికి వ్యతిరేకంగా సిపిఐ నాయకత్వంలో ప్రజా పోరాటాలు నిర్వహించుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, తిపిరాల శ్రీకాంత్ , సామాజిక తెలంగాణ రాష్ట్ర మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎండి ఇక్బాల్, జంపాల మల్లయ్య, నాగుల గాని మల్లయ్య, ఎల్లంల గట్టమ్మ, జంపాల స్వరూప, ఎల్లంల కొమురయ్య, ఎస్ కే బషీర్, ముత్యాల యాకన్న, ఎల్లంల కొమురయ్య,పురుగుజ్జ సత్తయ్య, కొదురుపాక పుల్లయ్య, రెడ్డబోయిన కొమురయ్య, ఎర్రగట్టు రాజాలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా వనం అంజయ్య

*రామన్నపేట , ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా మండల కేంద్రానికి చెందిన వనం అంజయ్యను రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేశారని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగుల య్యతెలి పారు. ఈ సందర్భంగా వనం అ ంజయ్య మాట్లాడుతూ నా పై నమ్మకంతో నన్ను నియమించినందున రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంజయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుపొందేలా తమ వంతు సహకారం అందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.వనం అంజయ్య నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దావునూరి వెంకటేశం, ముగ్గు నరసింహ, రమేష్ , గట్క శ్రీనివాస్, భైరబోయిన రమేశ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు




## ఎం. ఈ.ఎఫ్ . జిల్లా అధ్యక్షులు గా ఇంజ మహేష్ మాదిగ

*రాజాపేట, మార్చి 3*

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ మాదిగ తెలంగాణ రాష్ట్ర ఎం ఈ ఎఫ్ ( మాదిగ ఉద్యోగుల సమాఖ్య) రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న ఆధ్వ ర్యంలోఏకగ్రీవంగా యాదాద్రి జిల్లా అధ్యక్షుడిగా ఇంజ మహేష్ మాదిగ ని సోమవారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి సురేష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పత్రాన్ని సోమవారం హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఎం ఈ ఎఫ్ నాయకులకు, యాదాద్రి భువనగిరి జిల్లా, ఎం ఈ ఎఫ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. ఎం ఎస్ పి నాయకులకు, ఎమ్మెస్ ఎఫ్ నాయకులకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

*తుర్కపల్లి ,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుడు అప్పల గోపాల శర్మ ఆధ్వర్యంలో సరస్వతి మాత పుట్టిన రోజు సందర్భంగా వసంత పంచమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ఉపాధ్యాయురాలు సంతోషి, రాధా, రాజేశ్వరి ,శైలజ, కల్పన, శిరీష, లావణ్య ,జకియా విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎల్లంల సంజీవ రెడ్డి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి ఎల్లంల మణెమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఎల్లంల సంజీవరెడ్డి మాతృమూర్తి మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి అధ్యర్యంలో సంజీవ రెడ్డిని పరామర్శించి ప్రగడ సానిభూతిని తెలియజేస్తూ



## నాగార్జున పాఠశాలలో వసంత పంచమి ప్రత్యేక పూజలు

..... నూతనకల్.. ఫిబ్రవరి 3 ప్రభాతవార్త..

. మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ల ఆధ్వర్యంలో చదువుల తల్లి సరస్వతీ దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘ మాసంలో వచ్చే శుక్ల పంచమిని వసంత పంచమిగా వ్యవహరిస్తారనీ, చదువుల తల్లి సరస్వతీ దేవిని ప్రత్యేకంగా పూజించడంతోపాటు నది స్నానం, కుంభమేళాలో రాజ స్నానం ఆచరించడం జరుగుతుందని వసంత



పంచమి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, మహమ్మద్ మథిన్, యశ్వంత్, రమేష్, సౌమ్య, రాజేశ్వరి, నవ్య, మోనిక, ప్రియాంక, సునీత, యాస్మిన్, హేమలత, ప్రియాంక, పావని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలిఎస్సై

మోతె.. ఫిబ్రవరి 3 ప్రభాతవార్త.

. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు పెరిగిపోయాయని ఎస్ఐ యాదవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరి భా విద్యాలయంలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ ,మత్తు మందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ కళాబృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దని అన్నారు. బ్యాంక్ ఖాతా, ఎటిఎం, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని, సైబర్ మోసాలపై 1930 లోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని, వేధింపులపై100కు సమాచారం



ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఎస్ ఓ శ్రీదేవి, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ షరీఫ్, మహిళా కానిస్టేబుల్ విజయ, రేఖ కళాబృందం సభ్యులు గోపయ్య, గురులింగం, క్రిష్ణ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## .లక్ష డప్పులు.వేల గొంతుకలకార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

.తుంగతుర్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 7 న హైదరాబాద్ నడిబొడ్డున మందకృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే వేల గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి మాదిగ జర్నలిస్టులు పిలుపునిచ్చారు. భారీ సాంస్కృతిక ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ తుంగతుర్తి మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా తో పాటు మాదిగ జర్నలిస్టులు మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఈ రోజున మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమానికి అన్ని కులాలు వివిధ పార్టీలో ప్రజాసంఘాలు కుల సంఘాలు సంఘీభావం తెలపడం చారిత్రాత్మకమన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి వర్గీకరణ చేయాలని కోరారు. ఈ భారీ ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ శంకరం డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండగడుపుల లక్ష్మణ్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు ఎల్లయ్య, పోతురాజు వెంకన్న, ఇరుగు సైదులు, తడకమల్ల రవికుమార్, వంగాల వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండగడుపుల శ్రీనివాస్, మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్, నియోజకవర్గ అధ్యక్షులు పోలేపాక వీరమల్లు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల అంబేద్కర్, నూతనకల్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరశురాం, పోలేపాక అంజయ్య, ఆకారపు సైదులు, సామాజిక ఉద్యమ నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, కత్తుల నరేష్, మంగళపల్లి ఆనందరావు, కొండగడుపుల నవీన్, బొంకూరి నవీన్, లక్ష్మీకాంత్, రవిశంకర్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ప్రజలందరూ క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జిల్లా జడ్జి శ్రీవాణి, ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ గీత నాగశ్రీ అన్నారు. అక్షర ఫౌండేషన్, సూర్యాపేట మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ గీతా నాగేశ్వరి వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, రాయినిగూడెం, సూర్యాపేటలో సోమవారం నిర్వహించిన క్యాన్సర్ నివారణపై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడారు. క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధని, ప్రపంచంలో వంద రకాల క్యాన్సర్ ఉన్నాయని తెలిపారు దేశంలో క్యాన్సర్ తో మృతి చెందే వారి సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని తెలిపారు. ఈ వ్యాధి సోకడానికి ముఖ్య కారణాలు జన్యువులు జీవనశైలి ఆహారపు అలవాట్లు వలన క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొమ్ము, గర్భాశయ, కిడ్నీ, ఊపిరితులు, నోటి, యూరినల్ క్యాన్సర్ నిర్మూలనపై అవగాహన కల్పించారు.




అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నేడు క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స చేయవచ్చని తెలిపారు, సర్జరీ కంటే నివారణ పై దృష్టి సారించాలని తెలిపారు. సమాజంలో అక్షర ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, ఆడెపు రమేష్, సాధినేని శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, వినయ్ కుమార్, నీలిమ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలి..

... తుంగతుర్తి ఫిబ్రవరి 3. ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు గుండాల కొమరయ్య డిమాండ్ చేశారు. కార్యాలయం ముందు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత విస్మరించారని, ప్రభుత్వ వైఖరి కారణంగా తాము రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సి వస్తుందన్నారు. సదరం క్యాంపులు మండల కేంద్రాల్లో నిర్వహించాలని, బ్యాంకు లింకేజీ లేకుండా దివ్యాంగులందరికీ 10 లక్షల సబ్సిడీ లోన్ ఇవ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో పూర్తిగా ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దివ్యాంగులకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. మాజీ ఎంపీటీసీ నరేష్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ వెంకటేష్ సాయికిరణ్ పాల్గొన్నారు.






## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

..మోతె.. ఫిబ్రవరి 3ప్రభాతవార్త..



.మండలం లోని నేరడ వాయి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కండక్టర్ వెంకన్న కుమారుడు మధు ఇటీవలె గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం జరిగిన వారి దశదిన కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, యూత్ అధ్యక్షులు పాషా, మండల నాయకులు రామకోటి, పల్స మాల్సూర్ , భోజ్య నాయక్, కుక్క బిక్షం, గోదుల ఉపేందర్, బుర్ర సతీష్, నాయకులు, కార్యకర్తలు ,తదితరులు ఉన్నారు.

## వసంత పంచమి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) ఎ



ాసవి వనిత క్లబ్ సూర్యాపేట, ఆధ్వర్యంలో ప్రసిడెంట్ మిట్టపల్లిశ్రీదేవి వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతి విద్యా నిలయం సూర్యాపేటలో నిర్వహిస్తున్న చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బలపాలు, బిస్కెట్లు సోమవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్టిక్ వి 104 ఏ క్యాబినెట్ సెక్రటరి బికుమళ్ళ కృష్ణ క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరినాథ్ రీజియన్ చైర్మన్ తోణుకు నూరి సంతోష్ ,బుద్ధ శ్రీనివాస్ గుప్తా , డిస్టిక్ ఇంచార్జ్ గో సేవ మిట్టపల్లి రమేష్, సెక్రటరీ పాలవరపు భవాని, ట్రెజరర్ లకుమారపు పద్మజ, బేలిదే లక్ష్మి పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

.నాగారం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాదులో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకల బహిరంగ సభ వాల్ పోస్టర్ ను సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు బొజ్జ సైదులు మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల డప్పుల సభను మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క మాదిగ స్వచ్ఛందంగా తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్షల డప్పుల కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ నియోజకవర్గం అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ నాగారం మండల అధ్యక్షులు వంగూరి నరేష్ పి. వెంకటేష్ పరశురాములు రవి సోమ నరసయ్య డి.వెంకన్న సోమయ్య ఉప్పలయ్య మురళి తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా వసంత పంచమి వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)

వసంత పంచమిని పురస్కరించుకుని స్థానిక ట్రినిటీ విద్యా సంస్థల్లో సోమవారం సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసనం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శివరాణి, శ్రీదేవి, మంజుల, జ్యోతి, కొండమ్మ,



లోవకుమారి, సుమలత, స్వరూప, భార్గవి, శ్రీవాణి, నీరజ, స్వప్న, అంజలి తదితరులు పాల్గొన్నారు




## లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)



ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న చేపట్టిన లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా వర్గీకరణ అమలు కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలి రావాలన్నారు. 5ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం, బొడ్డు శ్రావణ్, ఊదరి నర్సింహా, గుడ్డేటి యాదయ్య, బక్క శ్రీనాథ్, ఊదరి వెంకటేశం మహాజన్, బోయ రాము, కట్టెల లింగస్వామి, ఊదరి నరసింహా, దొనకొండ కృష్ణ, ఊదరి శ్యామ్‌సుందర్, ఎర్ర శంకర్, బర్రె సుధాకర్, ఎర్ర గౌతం, బోదుల లింగస్వామి, బొడ్డు గణేష్, చీమకండ్ల శ్రీనివాస్, సుక్క కృష్ణ, గుడ్డేటి ప్రవీణ్, యాదగిరి, గణేష్ తదితరులున్నారు.

## మోడీ చిత్ర పటానికి పాలిభిషేకం

చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)



కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు, రాష్ట్రాలకు సముచిత ప్రాధాన్యత కల్పించిందని హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దూడల భిక్షం, అశోక్, కడారి కల్పన, పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసుల వెంకటేశం, చినుకని మల్లేశం, భాస్కర్, వంశీ, కడారి ఐలయ్య, ఊడుగు యాదయ్య, గౌతమ్, రవి, జంగయ్య, ఇజ్రాస్తి, వెంకటేశం, బడుగు ధనుంజయ్య, అమృతం దశరథ, దామోదర్‌రెడ్డి, గట్టు మొగులయ్య, బుడ్డ సురేష్, తోకల సాయికుమార్, మార్గం స్వామి, నరహరి తదితరులున్నారు.

## మిస్సింగ్ బాబు పట్టుకున్న పోలీసులు

తిరుమలగిరి ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె నజీర్‌పాషా శ్రీ రహీమోద్దీన్ వయస్సు 15 సంవత్సరాలు ఇతను సోమవారం నాడు తప్పిపోయాడు పోలీస్ స్టేషన్లో వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు తిరుమలగిరి పోలీసులు రంగంలోకి దిగి రెండు గంటలలో మిస్సయిన బాబులు ట్రాప్ చేసి తొర్రూర్లో ఆ వ్యక్తి ని పట్టుకొని వాళ్ల వ్యక్తిత్వాన్ని నిరూపించారు. పోలీసులు ఇంత తొందరలో పట్టుకోవడంతో ఆ గ్రామంలో పోలీసువారికి అభినందనలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవీ కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)



చౌటుపన్నల్‌లోని శ్రీశ్రీశ్రీ మార్కండేయ దేవస్థానంలో 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు, శ్రీశ్రీశ్రీ భద్రావతీదేవి భావనారుషి స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలను సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఆలయంలో సుప్రభాతం, గణపతిపూజ, స్వస్తి వాచనం, అంకురారోహణ, ధ్వజారోహణము, శ్రీ గణపతి శాంతి హోమం, ప్రసాద వితరణ తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీ వాసులు, ఆలయ ప్రధాన అర్చకులు గంజి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవీ కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)





చౌటుపన్నల్‌లోని శ్రీశ్రీశ్రీ మార్కండేయ దేవస్థానంలో 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు, శ్రీశ్రీశ్రీ భద్రావతీదేవి భావనారుషి స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలను సోమవారం అటహాసంగా ప్రారంభించారు. ఆలయంలో సుప్రభాతం, గణపతిపూజ, స్వస్తి వాచనం, అంకురారోహణ, ధ్వజారోహణము, శ్రీ గణపతి శాంతి హోమం, ప్రసాద వితరణ తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీ వాసులు, ఆలయ ప్రధాన అర్చకులు గంజి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


## లాల్ కమిటీ ఆధ్వర్యంలో సత్కారం

చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పదవీ విరమణ పొందిన బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లుగా విరమణ పొందిన పోలోజు శ్రీధర్‌బాబు, దండ హిమబిందు అరుణ్‌కుమార్‌లను లాల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చిన్నకొండూరు రోడ్డులోని పీర్లకొట్టం వద్ద ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముజావర్ ఎండి.బాబా, లాల్ కమిటీ అధ్యక్షులు పాశం రామరాజు, తోర్పునూరి మల్లేశం, మలిగె లింగస్వామి, మునుకుంట్ల చందు, అంతటి నరేష్, మలిగె రమేష్, యాట సంతు, ఎండి.మున్నా, అజీమ్, గౌస్, సలీం, జానీ, జాను తదితరులున్నారు.

## కిరాణా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, లింగస్వామి

చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ కిరాణా అసోసియేషన్ కార్యవర్గ సమావేశం సోమవారం అసోసియేషన్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు ఏకాభిప్రాయం మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా కాంశెట్టి వెంకటేశ్వర్లుగుప్తా, ప్రధాన కార్యదర్శిగా లింగాల లింగస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరాణా షాపుల నిర్వాహకులకు నిత్యం అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుతెలిపారు. ఈ సమావేశంలో గోశిక సత్యనారాయణ, వీసం చంద్రారెడ్డి, కాంశెట్టి చంద్రశేఖర్, ఢిల్లీ శంకర్‌రెడ్డి, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, తడకమల్ల శ్రీనివాస్, రమేష్, కృష్ణమూర్తి, విరోజి ప్రభాకర్, ఉప్పల కృష్ణ, మహేందర్‌రెడ్డి, వెంకటనర్సయ్య, శ్రీను, నరసింహా, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

గరిడేపల్లి ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. పొనుగోడు ఎస్సీ కాలనీలో ఇటీవల చనిపోయిన అప్పికట్ల సరిత కుటుంబానికి జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవింద రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు దీంతోపాటు గ్రామంలోని జోగు అరవింద రెడ్డి యువ సైన్యం ఆధ్వర్యంలో 5000 రూపాయలు, 50 కేజీల బియ్యం, ఒక నూనె డబ్బాను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించే విధంగా జె పి ఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ప్రమాదంలో అనారోగ్యంతో చనిపోయిన వ్యక్తి కుటుంబాలకు చేయూతనందించేందుకు పాటుపడుతున్నట్లు ఆయన వివరించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మలికంటి కార్తీక్, ఉపేందర్, పకీర, నందిపాటి సైదులు, నేలపట్ల రవి, అశోక్, మెడిసినమట్ల రాంబాబు, రఫీ, పృథ్వీ, మనోహర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# వెలిదండ లో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

గరిడేపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపినందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మండల పరిధిలోని వెలిదండ లో సోమవారం కాంగ్రెస్ సిపిఐ సిపిఎం పార్టీలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంతో పాటు కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలపై వివక్షత చూపిస్తుందని వారు ఆరోపించారు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వెలి దండ బస్టాండ్ సెంటర్లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల నియోజకవర్గ కన్వీనర్ మేకర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంటులో కేటాయించిన సంస్థలకు బడ్జెట్లో రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. విభజన జరిగి పదేళ్ల పూర్తయినప్పటికీ కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఆయన ఆరోపించారు. హనుమకొండ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు కర్మాగారం లాంటి వాటికి కూడా బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం బాధాకరమని తెలిపారు తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ పనుల రూపంలో లక్ష కోట్ల రూపాయలు కేంద్రం సేకరిస్తున్న విషయం ఆయన గుర్తు చేశారు దాని నుంచి 35 కూడా రాష్ట్రానికి కేటాయించకపోవడం దుర్మార్గమని బిజెపి దాని మిత్రపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాలకు నిధుల వరదలు పారిస్తూ ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలకు



నిధులు కేటాయించకపోవడం అత్యంత వివక్షత చూపించడమేనని ఇది ఫెడరల్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రం కక్షపూరిత వైఖరిని అవలంబిస్తుందని తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు వారిలో ఇద్దరు కేంద్ర మంత్రులు కేవలం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే మంత్రులై ఉండి కూడా నోరు విప్పడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా నిధులపై కొట్లాడాలని లేని పక్షంలో బిజెపి మంత్రులు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల నాయకులు యానాల సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ ప్రభుత్వం కేవలం మతోన్మాదాన్ని ప్రోత్సహించడమే తప్ప పరిపాలన చేతకావడం లేదని పుష్కరాల పేరుతో చేసే హడావిడి ప్రజల ప్రాణాలు రక్షించడంలో లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులను వెంటనే విడుదల చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందని బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పేదల కోసం మోడల్ కాలనీ లో నిర్మించిన 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు త్వరలో వారికి అందిస్తారని అన్నారు. రైతులకు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులను ప్రతి ఒక్కరికి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆరు నూరైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభు త్వం కృషి చేస్తుందని రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేంద్ర బడ్జెట్లో తెలంగా ణకు అన్యాయం జరిగిన రాష్ట్రంలో ఉన్న బిజెపి మంత్రు లు ఎంపీలు నోరు మెదపక పోవడం సరైన విధానం కాదన్నా రు. ప్రతిపక్ష పార్టీలున్న రాష్ట్రాల కు కేంద్రం న్యాయబద్ధంగా ఇవ్వా ల్సిన నిధులు కూడా ఇవ్వలేక పోవడం బాధాకరమన్నారు. ఇది సమైక్య స్ఫూర్తికి పూర్తిగా అన్యాయం చేయడమే అన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కు తీవ్ర అన్యాయం

)ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ ఛైర్మెన్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టి బొమ్మ లు సోమవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ, రాష్ట్రం నుంచి ప్రజలు పన్నులు రూపేణా కేంద్రానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుంటే, రాష్ట్రానికి వాటాగా రావాలిసిన నిధులను కూడా కేటాయించక పోవడాన్ని తప్పు పట్టారు. పట్టణ అధక్షులు అంజాద్ అలీ మాట్లాడుమా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన రీజనల్ రింగ్ రోడ్డుకు, రింగ్ రైల్ కు, మూసీ పునరుజ్జీవానికి, మెట్రో రైలు విస్తరణకు, కొత్త రైల్వే లైన్ లకు, జాతీయ రహదారులు తదితర వాటికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు వినతి పత్రాలు ఇచ్చినా కనీసం పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ వాణిజ్య సెల్ జిల్లా ఛైర్మెన్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుమా ఇది పూర్తిగా బిజెపి తన రాజకీయ ప్రయోగాలకోసం రూపొందించిన బడ్జెట్ లాగా ఉందని దుయ్యబట్టారు.బిజెపి తమ మిత్రరాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించి, సమీపం లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు ఎక్కువ బడ్జెట్ కేటాయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులతో కలిపి 6 గురు



బిజెపి ఎం.పి.లు ఉన్నారని వాళ్ళు కనీసం నోరు మెదపకపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని చకిలం డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయించే దాకా కాంగ్రెస్ పార్టీ అవిశ్రాంత పోరాటం చేస్తుందని, కేంద్రం ఈ విధంగా రాష్ట్రాల పట్ల వివక్ష చూపించడం మంచిది కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం, బైరు శైలేందర్, దారావత్ వీరన్న నాయక్, కుమ్మరికుంట్ల వేణు,వేములకొండ పద్మ, బేగ్ జావేద్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, రుద్రంగి రవి, శబరీనాథ్, బచ్చలికూర శ్రీనివాస్, అన్నమయ్య రాము, ఇస్రార్ అహ్మద్, చెరుకు రాము, వెన్న మధుకర్ రెడ్డి, పందిరి మల్లయ్య, జమాండ్ల సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి శంకర్ రెడ్డి,కోల నాగరాజు, గునగంటి సైదులు,రాపర్తి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకులు దివ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత మహా పశు వైద్య శిబిరం

మఠంపల్లి ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:

మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఈనెల నాలుగో తేదీ మంగళవారం ఉచిత మహా పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రైతులు పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని మహా సిమెంట్ పరిశ్రమ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మై హోమ్ సిమెంట్ పరిశ్రమ తెలంగాణ రాష్ట్ర పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సూర్యాపేట జిల్లా వారిచే సంయుక్తంగా ఉచిత మహా పశువైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ శిబిరంలో వ్యాధిగ్రస్త పశువులకు ఉచితంగా వ్యాధి నిర్ధారించి చికిత్స చేయబడును దీర్ఘకాలికంగా చూడు కట్టని పశువులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని వ్యాధిగ్రస్త గొర్రెలకు, మేకలకు చికిత్స మరియు పోషక మందులు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు పశుపోషకులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

# చల్లూరు చెరువులో రాజపేట మండల రైతు జేఏసీ నిరస

రాజపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. చల్లూరు గ్రామ పరిధిలో ఉండే చెరువులు మల్లయ్య చెరువు, మల్లవాణి చెరువు, చెండాయ చెరువులను నీళ్లు నింపాలని రైతు జేసి ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నట్టు తిరుమలేష్, గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి. ఎన్ . గోపాల్ రెడ్డి, బుడిగ జంగాల జిల్లా అధ్యక్షులు రాజు, భాస్కర్ కోపరేటివ్ వైస్ ఛైర్మన్ కాకల్ల ఉపేందర్, చింతల దాసు, బో గోని ఉప్పలయ్య, నర్సాపూర్, చలవలపల్లి లక్ష్మణ్, నాగపురి పుల్లయ్య, భగవాన్ రెడ్డి, చల్లూరు గ్రామ రైతులు, బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి సామల రమేష్ మండల కార్మిక శాఖ అధ్యక్షులు నట్టా విజయ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుంటి కృష్ణ, బిజెపి బూతు అధ్యక్షులు గంగు జలంధర్ రెడ్డి, బి ఆర్ ఎస్ . యూత్ అధ్యక్షులు ఆముదాల అజయ్, బండపల్లి మధు, ఆర్ సాయి, కోట పవన్, బండపల్లి ప్రశాంత్, గుంటి నవీన్, రేణిగుంట ప్రశాంత, రైతులు అరకాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ గణపురం మార్కండేయ, ఆరుకాల తిరుపతిరెడ్డి, రేణిగుంట నరసయ్య, సార్ల రాములు,వై.మల్లేశం, బొంత నర్సింలు, రేణిగుంట తిరుపతి వర్కర్ నరసయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ వార్షికోత్సవ వేడుకలు

రాజపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సకల దేవతలు కొలువైన మహిమాన్విత అతి పురాతన రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం ఆలయ ద్విదశాబ్ది వార్షికోత్స వ వేడుకలు, వసంత పంచమి ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు, వచ్చని తోరణాలు, విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక కళ్యాణమంటపాలు పూలతో ఏర్పాటు చేసి శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్స వం నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని చేపట్టారు. బ్రహ్మశ్రీ త్రిగుల్ల రామమూర్తి శర్మ, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, కలశస్థాపన, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పంచామృత అభిషేకములు, ఆవాహిత దేవత హవనములు కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు శ్రీ సీత రామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూల పందిరిలో కనుల పండుగ నిర్వహించారు. కళ్యాణ తంతును తీగుల్ల రామమూర్తి శర్మ వివరిస్తూ పాల్గొన్న వారికి విన్నవారికి కలిగే పుణ్యఫలాలను తెలియజేశారు. శ్రీ స్వామి వారి కళ్యాణోత్స వం అనంతరం సరస్వతి పూజ, సామూహిక అక్షరాభ్యాసం, కార్యక్రమాలు జరిపారు. మధ్యాహ్నం భక్తజనులకు మహాదాశీర్వచనము తీర్థప్రసాదవితరణ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. చిన్నారి రేణు శ్రీ భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాయంత్రం మాంటిస్సోరి స్కూలు కరస్పాండెంట్ దశరథ ఆధ్వర్యంలో విద్యార్థినిలు రామాయణ నృత్య సహిత కథగానాన్ని చేపట్టారు. పల్లకి సేవ అనంతరం హైదరాబాదుకు చెందిన పబ్బోజు శోభారాణి బృందం చే మంగళ నీరాజన సేవా భజన కార్యక్రమాల్ని చేపట్టగా భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మ ధన్యంగా భావించారు. కార్యక్రమం నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు నంగునూరు రాజేశ్వర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా నంగునూరు రంగయ్య రాణి నంగునూరు సోమయ్య ప్రణవి రవిశంకర్ నాగమణి దంపతులు కళ్యాణ తంతు కార్యక్రమంలో పాల్గొన్నారు. రేణిగుంట సంకల్ప సిద్ధిశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యులు ఎల్లారెడ్డి, రఘునాథపురం గ్రామానికి చెందిన లోక పాండు దేవిక పుణ్య దంపతులు కార్యక్రమంలో పాల్గొనగా ఆలయనిర్వాకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు మహిళలు ఆలయ ట్రస్టు సభ్యులు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# మాకు న్యాయం చేయండి మంత్రి సారు

## పేదల ఇండ్లు కూల్చుతున్నారని మహిళల ఆవేదన

## - రెవిన్యూ అధికారుల చర్యను నిరసిస్తూ

## ఇందిరాచౌక్ వద్ద ధర్నా

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ కే ంద్రమైన హుజూర్‌నగర్‌లో మాకు న్యాయం చేయండి మంత్రిసారు అంటూ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద ఇండ్లు కోల్పోతున్న 30 మందికిపైగా పేద మహిళలు అక్కడి కుటుంబాల వ్యక్తులు సోమవారం సాయంత్రం పట్టణంలోని ఇం దిరాచౌక్ వద్ద సుమారు అర్ధ గంట సేపు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పేద మహిళలు మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొకా ్కడే పేద కుటుంబాలకు చెందినవారమని, మాలో చాలా మంది గతంలో కాలువకట్టలమీద అలాగే మరికొంత మంది మిర్యాలగూడ రహదారివెంట ఉండేవారమని రహ దారి విస్తరణ, కాలువల ఆధునీకరణ పేరిట తమ గుడిసెలు, ఇండ్లు తొలగించి కొని ్న సంవత్సరాల క్రితం గట్టు వద్ద ఇండ్ల స్థలాలతోపాటు పట్టాలు ఇచ్చారని తెలి పారు. మిత్తికి డబ్బులు తెచ్చి కొంతభాగం ఇండ్లు నిర్మించుకున్నామని గత కొన్నిరోజులుగా రెవిన్యూ అధికారులు ప్రోక్లయిన్‌లతో వచ్చి ఇండ్లు కూలుస్తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. అప్పులు చేసి తినితినక సొంతగూడు నిర్మించుకుంటే అధికారులు ఇష్టం వచ్చినట్లుగా తమ ఇండ్లను ఖాళీ చేయాలని బలవంతం చేస్తూ ఇబ్బం



దులపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి ఇండ్లు కూల్చి ఫణిగిరి గట్టు వద్ద కేవలం కొంత జాగా మాత్రమే ఇచ్చారని, అప్పులు చేసి నిర్మిం చుకున్న ఇండ్లు కూల్చివేస్తే తాము ఎక్కడ ఉండాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో కోర్టు నిర్మాణం కోసం పేదల ఇండ్లు కూల్చడం తగదని, తమ కు న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యమని ఇండ్లకోసం మళ్లీ ఎక్కడకి వెళ్లాలో తెలియని పరిస్థితి ఉందని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ కు న్యాయం చేసి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు బండి రేణుక, బాణోతు నాగమణి, మంగమ్మ, మంగళపల్లి స్వాతి, పార్వతి, రా ళ్లబండి ఉష, హసీనా, పింగళి నాగమణి, బత్తుల మల్లమ ్మ, పి.ప్రియాంక, గుంజ లక్ష్మమ్మ, భారతం సుమలత, గోదావరి, దేశబోయిన తిరపమ వె ంకాన్న, సాంబ య్య తదితర ఇండ్ల స్థలాల బాధిత మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

## -ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు సోమవారంఅంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండుగా శోభాయామనంగా , వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయకమిటి నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. కళ్యాణ మహోత్సవ వేడుకల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహంచారు. అయనకు అలయ కమిటి మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతంపలికి వేడుకలను



వీక్షించేలా చర్యలు చేపట్టారు. అలయ పూజారులు రాధాకృష్ణ, రామానుజాచార్యులు, పరుశురాంశర్మలఅధ్వర్యంలోని అచార్యబృందం అయనకు వేదమంత్రోచ్చరణల మధ్య వేద అశీర్వచనాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు అరాధ్య దైవమైన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్దికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అలయ శాశ్వత ధర్మకర్త డాక్టర్ శరత్‌బాబు, రత్నగిరిరావు, తుమ్మల రామశాస్త్రి, శివకోటేశ్వర్‌రావు, గోపాల్‌రావు, డాక్టర్ ప్రశాంత్, రమాకాంత్‌బాబు, చిల్లంచర్ల చిన్న లింగయ్య, కుక్కడపు రాంమూర్తి, దుర్గా భవాని, శంకర్, సత్యనారాయణ, టీజీఈఈ 327 యూనియన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు కార్యక్రమానికి తమ వంతు సహకారం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల 7న జరుగనున్న లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమంలో తమ ఊరి నుండి పాల్గొనబోతున్న మాదిగ సోదరులకు యల్లారెడ్డిగూడెం గ్రామ మాజి సర్పంచ్ కొండూరు శంకర్ తన మద్దతును క్రటిస్తూ వారికి రూ.20 వేలు, 15 డప్పులను అందజేశారు.గ్రామానికి చెందిన గండికోట రాంబాబు తన మద్దతు ప్రకటించి తన వంతు సహకారంగా 10 డప్పులను, దండు కృష్ణ 20 డప్పులు బహుకరించారు.కార్యక్రమానికి తమ మద్దతు ప్రకటించి విరాళాలు అందించిన దాతలకు ఎంఆర్‌పిఎస్‌గ్రామ శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఇంటికో డప్పు...ఊరికో బండితో కదలిరండి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



ఈనెల 7న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమంలో మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలని నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మేడి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాల్ వద్ద ఆయన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఇంటికో డప్పు ఊరికో బండి చొప్పున కదలాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివశంకర్, పట్టణ అధ్యక్షుడు మంద సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు లింగాల రాములు, మంద శంకర్, బండారు రామలింగం, సిరిపంగి స్వామి, మంద ఎల్లయ్య, లింగాల ముత్తయ్య, బండారు చందు, వడ్డేపల్లి నాగరాజు, మంద రవి, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల కోడ్ అమలుతో రాజకీయాలకు సంబంధించిన ఫ్లెక్సీ, కటౌట్లు తొలగింపు


*రాజపేట, ఫిబ్రవరి 3ప్రభాతవార్త*



ఎన్నికల కోడ్ అమలుతో రాజపేట మండల కేంద్రంలోని ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు. పంచాయతీ కార్యదర్శి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలోని అన్ని ప్రదేశాలలో ఉన్న రాజకీయపరమైన వాల్ రైటింగ్ ఫ్లెక్సీలను తొలగించారు.

## ఎస్సీ చైర్మన్ నాగరి ప్రీతంకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షునికి సన్మానం

*మోత్కూర్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన నాగరి గారి ప్రీతంకు ఇటీవలే యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమించబడిన పైళ్ల సోమిరెడ్డిని తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ సమావేశం లో కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానించారు సన్మాన కార్యక్రమం భారీ ఎత్తున పూలదండలు శాలువాలతో ఎల్ ఎన్ గార్డెన్ నిండిపోయింది సన్మాన కార్యక్రమంలో ఎస్సీ చైర్మన్ నాగరి ప్రీతం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి మాట్లాడుతున్నంత సేపు పార్టీని బతికించుకుంటాం కాంగ్రెస్ను కాపాడుకుంటాం అంటూ నినాదాలు చేశారు కార్యకర్తలకు అండగా ఉంటాము ఆదుకుంటామని మాట్లాడగానే చప్పట్లతో ప్రాంగణమంతా మార్మోగింది సన్మాన చప్పట్లు ఎమ్మెల్యే పై విమర్శలు సమావేశం దద్దరిల్లింది

## చౌడంపల్లి చెరువులోకి చేరిన కృష్ణమ్మ నీళ్లు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

నార్కెట్పల్లి మండలం చౌడంపల్లి గ్రామంలో ఉన్నటువంటి బ్రాహ్మణ వెళ్ళాముల ఉదయ సముద్ర ఎత్తిపోతల ప్రాజెక్టు లో చౌడంపల్లి గ్రామ రైతుల భూమి సుమారుగా 400 ఎకరాలు ఉంది ,అయితే ఆ ప్రాజెక్టు భూగర్భ జలాలు ఆ గ్రామ వైపు రాకుండా ఒక డైట్ వచ్చిన సంగతి ఇంతకుముందుకే తెలిసిన విషయం అయితే ఈ విషయం గురించి చౌడంపల్లి గ్రామ ఉపసర్పంచ్ దామర ఉదయ్ కుమార్ గారు నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు రైతులతో వెళ్లి గ్రామ చెరువు నింపాలని వినతిపత్రం అందజేశారు.స్థానిక అధికార పార్టీ నాయకుల సహకారంతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంల దృష్టికి తీసుకువెళ్ళగా వారు వెంటనే స్పందించి అధికారులని ఆదేశించడంతో గత వారం రోజుల క్రితం కుడి కాల్వ నుండి ఉపకాల్వ దగ్గర ఉన్నటువంటి చిన్న తూము నుండి నీటిని వదిలారు.సోమవారం వసంతి పంచమి సందర్భంగా ఉదయం చౌడంపల్లి గ్రామ చెరువులోనికి నీళ్ల చేరగా గ్రామస్థులు ఆనందోత్సాహాలతో కృష్ణమ్మ తల్లి గ్రామానికి చేరిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు రైతులు.గ్రామస్థులంతా చెరువు దగ్గరకు వెళ్లి చెరువులో ఉన్నటువంటి కట్టమైసమ్మకి పూజలు నిర్వహించి చెరువులోకి వస్తున్న కాలువ దగ్గర పూజలు , జలహారతి చేసి గత నెల రోజుల నుండి గ్రామ చెరువు లోనికి నీళ్ల రావడానికి సహకరించిన ఉపసర్పంచ్ దామర ఉదయ్ కుమార్, మంత్రి, ఎమ్మెల్యేలకు గ్రామ ప్రజలందరూ ధన్యవాదములు తెలియజేశారు.

